PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 128 | విజయవాడ, బుధవారం 10 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Wednesday 10 December 2025 | Rs

140కోట్ల మంది పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనా !
- ఇసి వైఖరిపై పిటిషనర్ల వాదనలు
- ఎస్ఐఆర్‌ను కొనసాగించాల్సిందే
- స్పష్టం చేసిన సుప్రీం
- పిటిషన్లు వెల్లువెత్తడంపై సుప్రీం అసహనం

7

ఆదుకున్న హార్దిక్
- మిస్టరీ స్పిన్నర్ వరుణ్ మాయ
- దక్షిణాఫ్రికా 74పరుగులకే ఆలౌట్
- తొలి టి20లో టీమిండియా ఘన విజయం

8

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారు

ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తున్న ప్రభుత్వం
ఎస్ఐఆర్‌పై చర్చలో ప్రతిపక్షాలు

ఎన్నికల కమిషన్‌ను దానికే వాడుకుంటున్నారు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఎన్నికల కమిషన్‌ను నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వాడుకుంటోందని లోక్‌సభలో ప్రతిపక్షాలు విమర్శించాయి. మంగళవారం ఎన్నికల సంస్కరణలు, ఎస్ఐఆర్ పై లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బ తీస్తున్నారని అన్నారు. పాత పద్ధతిలోనే ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. పతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఇసి నియామకంలో మోడి, అమిత్ షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండా అని, ఆ ఎజెండానే ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు.

దేశంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల కమిషనర్లకు మోడి, అమిత్ షా బహుమతులిస్తున్నారని, కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని విమర్శించారు. తాను నిజాలు మాట్లాడుతుంటే బిజెపి జీర్ణించుకోలేక పోతోందని చెప్పారు. తాను పూర్తి ఆధారాలతోనే ఓట్ల చోరీ గురించి మాట్లాడుతున్నానని అన్నారు. ఉత్తరప్రదేశ్, హర్యానాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సిసి ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని చెప్పారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు ఇసి ఎందుకు సమాధానం ఇవ్వడం లేదన్నారు.



మూడు ప్రశ్నలు

ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి రాహుల్ గాంధీ మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది. దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా..? ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? ఇసి నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా కనిపిస్తున్నాయి ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు ప్రభుత్వం చేపడుతుందా? అని ప్రశ్నించిన ఆయన, ఆ ప్రశ్నలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

'ఓటు చోరీ కాదు ...దోపిడీ': అఖిలేష్ యాదవ్

ఎస్పి ఎంపి అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ, అధికార బిజెపి ఎన్నికల ప్రక్రియలను తారుమారు చేస్తోందని విమర్శించారు. "ఓటు చోరీ ఓటు దోపిడీగా మారిపోయింది" అని పేర్కొన్నారు. రాంపూర్ లోక్‌సభ ఉప ఎన్నికను ఉటంకిస్తూ, పోలీసులు ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకున్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా ఉంటేనే సంస్కరణలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఎపర్ బ్యాలెట్‌కు తిరిగి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్మనీ, యుఎస్ వంటి దేశాలు ఇప్పటికీ వాటిపై ఆధారపడుతున్నాయని పేర్కొన్నారు. న్యాయమైన ఎన్నికలు జరిగితే, బిజెపి "ఒక్క సీటు కూడా గెలవదు" అని ఆయన అన్నారు.

ఒత్తిడితోనే బిఎల్ఒల ఆత్మహత్యలు

బిఎల్ఒల ఆత్మహత్యలు, అనారోగ్యాలు ఎస్ఐఆర్ ఒత్తిడితో ముడిపడి ఉన్నాయని టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్ల (బిఎల్ఒల)పై తీవ్ర పని ఒత్తిడి ఉందని ఆయన చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో చాలా మంది బిఎల్ఒలు అనారోగ్యానికి గురయ్యారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఆర్జేడి ఎంపి అభయ్ కుమార్ సిన్హా మాట్లాడుతూ బీహార్‌లో పరివార్, రాజకీయాల గురించి ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల వ్యవస్థ ముప్పులో ఉందని ఆయన అన్నారు. ఒక కళాశాల సమీపంలో వివిప్యాట్ స్లిప్పులు దొరికిన అంశాన్ని ఆయన ప్రశ్నించారు. శివసేన (యుబిటి) ఎంపి అనిల్ దేశాయ్, ఎన్‌సిపి (ఎస్‌పి) సుప్రియా సులే ఇద్దరూ మహారాష్ట్రలో ఎన్నికల సమయంలో సమస్యల గురించి లేవనెత్తారు

ఎస్ఐఆర్ మొదటిసారి కాదు : అర్జున్ రామ్ మేఘవాల్

కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ మాట్లాడుతూ దేశంలో ఎస్ఐఆర్ అమలు చేయడం ఇదే మొదటిసారి కాదని అన్నారు. ఇది గతంలో కూడా జరిగిందని అన్నారు. సమానత్వం ఎస్ఐఆర్ కి ఆధారమని, అదే ప్రాథమిక సూత్రమని అన్నారు. పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని

వైసిపి ఎంపి మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. అందరికీ సౌకర్యంగా ఉంటే, ఎస్ఐఆర్ తో తమకు ఎటువంటి ఇబ్బంది లేదని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, వెబ్ కాస్టింగ్ అన్ని పార్టీలకు అందు బాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఇవిఎంలు హాక్ చేయొచ్చని ఎలన్ మాస్క్ సహా అనేక మంది నిపుణులు అంటున్నారని, అభివృద్ధి చెందిన దేశాలు సైతం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నాయని అన్నారు. అందుకే పేపర్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలు తొలగిపోతాయని అన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్

- ఫ్రీహోల్డ్ అసైన్డ్ భూములు పున:పరిశీలన
- రెవెన్యూశాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పట్టాదారుపాస్ పుస్తకాలతో సహా అన్నింటిని రియల్‌టైమ్‌లో ఆటోమ్యుటేషన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం రెవెన్యూశాఖపై ఆయన సమీక్షించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. 2027 డిసెంబరు నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జాయింట్ లాండ్ పార్సెల్స్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరిం చాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఇసి జారీ చేయడం సులభమ వుతుందన్నారు. వైసిపి హయాంలో ఫ్రీ హోల్డ్‌లో తొలగించిన అసైన్డ్ భూముల వివరాలను పున: పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవన్నారు. వివాదాస్పద(డిస్‌ప్యూట్) భూముల వివాదాలను పరిష్కరించే అధికారం ఇప్పటి వరకు జాయింట్ కలెక్టర్లకు ఉండగా ఆ అధికారాన్ని ఆర్‌డిఓలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ధేశించారు. చుక్కల భూములను 22(ఎ) నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

ఆక్వా సాగుచేస్తున్న అసైన్డ్ భూములు రెగ్యులరైజ్

ఆక్వాకల్చర్ సాగుచేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కులధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఆర్‌టిజిఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలన్నారు. మునిసిపల్ పరిధిలోని అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సుల మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాలని 50శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయాలని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,619కోట్లు రెవెన్యూ లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖలో 86శాతం వివాదాలు పరిష్కరించినట్లు అధికారులు సిఎంకు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సిసిఎల్ఎ అధికారులు పాల్గొన్నారు.

లారీల సమ్మె వాయిదా

- ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం వాహనాల ఫిట్‌నెస్ రేట్లను ఇబ్బడిముబ్బడిగా పెంచడాన్ని నిరసిస్తూ 9న అర్ధరాత్రి నుంచి చేపట్టాల్సిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వైవి ఈశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ పట్ల సానూకూలంగా స్పందించిందని, ఫిట్‌నెస్ రేట్లను హోల్డ్ చేయాలంటే నాలుగు రోజులు సమయం పడుతుందని, అందుకు సహకరించాలని రవాణాశాఖ అధికారులు కోరారని తెలిపారు. ఈ నేపథ్యంలో లారీల సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

'కొటియా' గుండెల్లో బాక్సైట్ గునపం

- సుప్రీంకోర్టు స్టే ఉన్నా బాక్సైట్ తవ్వకాలకు ఒడిశా దూకుడు
- పొట్టంగి సమితిలో 1,745 ఎకరాలు లీజుకిచ్చిన బిజెపి సర్కారు
- ఎపి కార్యకలాపాలను అడ్డుకుంటున్న ఒడిశా అధికారులు

ప్రజాశక్తి- పార్వతీపురం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోగల వివాదాస్పద కొటియా గ్రామాల గుండెల్లో బాక్సైట్ తవ్వకాలకు గునపం దించేందుకు రంగం సిద్ధమైంది. సుప్రీం కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ గత కొంతకాలంగా ఒడిశాలోని బిజెపి సర్కార్ దూకుడు ప్రదర్శిస్తోంది. వివాదాస్పద కొటియా గ్రామాల్లోకి ఆంధ్రా అధికారులను, ఉద్యోగులను రానీయకుండా అడ్డుకుంటోంది. ఎగువ శెంబి, దిగువ శెంబి, గంజాయిబద్ర గ్రామాల్లో పుష్కలంగా ఉన్న బాక్సైట్ గనులను కొల్లగొట్టేందుకు 1,745 ఎకరాల భూములను లీజుకిచ్చింది. ఒడిశా ప్రభుత్వం ఏకపక్షంగా పొట్టంగి సమితి పరిధిలో ఉన్న బాక్సైట్ తవ్వకాలకు అనుమతి మంజూరు చేసింది. ఈ భూముల్లోనే చాలావరకు కొటియా గిరిజన గ్రామాలు ఉన్నాయి. కొరాపుట్ జిల్లా దమన్‌జోడిలో ఉన్న నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో) రిఫైనరీ సామర్థ్యాన్ని 22.75 లక్షల నుంచి 32.75 లక్షల టన్నులకు పెంచాలని నిర్ణయించారు. దీనికి కావాల్సిన బాక్సైట్ ముడిసరుకును కొటియా గ్రామాల నుంచి తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు బాక్సైట్ తవ్వకాలకు దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు 50 సంవత్సరాల లీజుకు అనుమతి మంజూరు చేసింది. వచ్చే నెల నుంచి బాక్సైట్ తవ్వకాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒడిశా అధికారులు, పోలీసులు వ్యూహాత్మకంగా ఎపి అధికారులను కొటియా గ్రామాల్లోకి అడుగు పెట్టనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నారు. గిరిశిఖర గ్రామాల్లో ఉన్న కొటియా గ్రామాల గిరిజనులు పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. మైనింగ్ తవ్వకాలు ప్రారంభమైతే వేలాది మంది గిరిజనుల మనుగడ ప్రమాదంలో పడనుంది. వివాదాస్పద కొటియా గ్రామాల్లో ఖనిజ సంపద పుష్కలంగా ఉండడంతో ఆ గ్రామాలపై ఆధిపత్యం కోసం ఒడిశా నానా తంటాలు పడుతోంది. మెజారిటీ గ్రామాల గిరిజనులు వ్యతిరేకంగా ఉండడంతో మైనింగ్ తవ్వకాలకు వెనకాడుతూ వచ్చింది. 2024 ఎన్నికల్లో ఒడిశాలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎపిలోనూ టిడిపి, జనసేన, బిజెపిలతో కూడిన ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అక్కడ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొటియా గ్రామాల గిరిజనులపై దౌర్జన్యాలు పెరిగాయి. స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ కొటియా గ్రామాల్లో పర్యటించేందుకు వెళ్తున్న ఎపి అధికారులను ఒడిశా పోలీసులు, అధికారులు అడ్డుకుంటున్నారు. ఇటీవల గంజాయిబద్రలో వైద్యశిబిరం నిర్వహించడానికి వెళ్లిన తోణాం వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్, సిబ్బందిని ఒడిశా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపేశారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా కొటియా గ్రామాలకు వెళ్లిన ఎపి వ్యవసాయ సిబ్బందిని కూడా అడ్డుకున్నారు.

బాక్సైట్ తవ్వకాలతో కనుమరుగు కానున్న ఎగువ గంజాయిబద్ర గ్రామం

2019 నుంచీ...

ఒడిశా, ఎపి మధ్య 1968 నుంచి వివాదాస్పదంగా కొటియా గ్రామాలున్నాయి. గత ఐదు సంవత్సరాల క్రితం వరకు ఈ గ్రామాల్లో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అభివృద్ధి, మిగతా 7లో

భారత్ బియ్యంపై సుంకం

- ట్రంప్ బెదిరింపులు

వాషింగ్టన్ : భారత్ బియ్యంతో సహా వ్యవసాయ దిగుమతులపై సుంకాలు విధించేందుకు తన ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ బెదిరించారు. భారత్ నుంచి సబ్సిడీతో దిగుమతి అవుతున్న బియ్యం అమెరికా మార్కెట్లను దెబ్బతీస్తోందని, ఫలితంగా దేశంలో ధరలు పడిపోతున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమెరికా రైతులు కోరుతున్నారని ట్రంప్ చెప్పారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా మార్కెట్లను దెబ్బతీస్తున్న దేశాలను గుర్తించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కెనడా నుంచి దిగుమతి అవుతున్న ఎరువులపై కూడా సుంకాలు విధిస్తామని తెలిపారు. అమెరికా ఉత్పత్తులను పెంచేందుకు భారీగా సుంకాలను విధించే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. భారత్, థాయ్‌లాండ్, చైనా వంటి దేశాలు పెద్దయెత్తున మోసానికి పాల్పడుతున్నాయని లూసియానాలోని కెన్నడీ రైస్ మిల్లు సిఇఒ మెర్లీ కెన్నడీ.. దేశాధ్యక్షుడికి ఫిర్యాదు చేశారు. దీంతో ఏయే దేశాల నుంచి చౌకగా సరుకులు డంపింగ్ అవుతున్నాయో పరిశీలించాలని ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్‌ను ట్రంప్ కోరారు.

మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టొద్దు

- తమిళనాడులో ఐదు వామపక్షాల సంయుక్త ప్రకటన
- ప్రజాసమస్యల నుండి దృష్టి మళ్లించేందుకేనని విమర్శ

న్యూఢిల్లీ : రాజకీయ ప్రయోజనాలు పొందాలన్న నీచబుద్ధితో తమిళనాడులో మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు బిజెపి, ఇతర హిందూత్వ మతోన్మాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను వామపక్షాలు తీవ్రంగా ఖండించాయి. మదురై జిల్లాలోని తిరుప్పరన్‌కుండ్రమ్ కొండపై వున్న ఆరాధనా స్థలాల చుట్టూ వివాదాన్ని లేవనెత్తడం ద్వారా ఆ శక్తులు ఇటువంటి ప్రయత్నాలకు పాల్పడుతున్నాయని విమర్శించాయి. ఈ మేరకు ఐదు వామపక్షాలు సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎం-ఎల్) లిబరేషన్, ఆర్ఎస్‌పి, ఎఐఎఫ్‌బి నేతలైన ఎం.ఎ.బేబీ, డి.రాజా, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, జి.దేవరాజన్‌లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

తిరుప్పరన్‌కుండ్రమ్ కొండపై మూడు ఆలయాలు, దర్గా వున్నాయి. ఇవి కాకుండా అనేక ప్రాచీన జైన గుహలు కూడా వున్నాయి. అనేక శతాబ్దాలుగా, ఈ కొండ మత సామరస్యతకు, శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచింది. వివిధ మత విశ్వాసాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవంతో వారి వారి మతపరమైన ఆచారాలు, పద్ధతులను పాటిస్తూ వచ్చారు. వివిధ కమ్యూనిటీల సభ్యులు ఎలాంటి విద్వేషాలు లేకుండా కలిసి జీవిస్తూ వచ్చారు. అయితే, తమిళనాడులో రాజకీయ లబ్ది పొందే లక్ష్యంతో, బిజెపి నేతలు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ ప్రదేశాన్ని 'దక్షిణాది అయోధ్య'గా ముద్ర వేశారు. బయటనుండి వ్యక్తులను తీసుకు వచ్చి, ఒక సంఘటనను రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేశారు. అక్కడున్న వాతావరణాన్ని చెడగొట్టేందుకు, అసమ్మతి, విద్వేషాలను పాదుకొల్పేందుకు వారు సోషల్ మీడియాను కూడా ఉపయోగించారు. ఇప్పుడు డిసెంబరులో, ఈ అంశంపై పిటిషన్‌ను విచారిస్తూ మద్రాసు హైకోర్టు మదురై బెంచ్, దురదృష్టవశాత్తూ గత కోర్టు రూలింగ్స్‌ను, చారిత్రక రికార్డులను, ఆరాధనా స్థలాల చట్టం, 1991ని విస్మరించింది. సికిందర్ బాదుషా దర్గాకు పక్కనే బ్రిటీష్ కాలం నాటి సర్వే పిల్లర్‌పైన కార్తీక దీపాన్ని వెలిగించడానికి పిటిషనర్‌ను అనుమతించడం ద్వారా కోర్టు మతోన్మాద శక్తులకు ఒక అవకాశాన్ని కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ పాలనా యంత్రాంగం అభ్యంతరాలను పక్కనబెట్టిన సింగిల్ జడ్జి బెంచ్, దీని కోసం సిఐఎస్ఎఫ్ రక్షణ కోరేందుకు పిటిషనర్‌ను కూడా అనుమతించింది. ఈ చర్యలు, ప్రకటనలన్నీ కూడా గతంలోని తీర్పులను పట్టించుకోకపోవడమే కాదు, శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని మిగతా 7లో



శేఖర్‌రెడ్డి లక్ష్మణ్‌కుమార్

'సంస్కృత వర్సిటీ' కీచకులు అరెస్టు

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి జిల్లా)

తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో లైంగిక వేధింపులకు పాల్పడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌కుమార్, మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. బాధితురాలి వివరణ ఆధారంగా కేసులో అదనంగా 63, 68 బిఎన్ఎస్ సెక్షన్లు చేర్చారు. తొలుత యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు వెస్ట్ స్టేషన్‌లో క్రైం నంబర్ 183/2025, యుఎస్ 75(1), 77, 79, ఆర్/డబ్ల్యు 3(5), బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు.

రాజధాని రైతులకు చెరువు భూముల్లో ప్లాట్లు

కోర్టు కేసు నేపథ్యంలో ఆందోళన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నగరంలో సమీకరణ పద్ధతిలో భూములు తీసుకున్న ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను చెరువు భూముల్లో కేటాయించింది. తుళ్లూరు, దొండపాడులో వీటికి సంబంధించిన వ్యవహారం బయటకు వచ్చింది. భూమి స్థితిని మార్చకుండా ప్రభుత్వం ఈ కేటాయింపులు చేయడంతో రికార్డుల్లో అవి నిషేధిత భూములుగానే కనిపిస్తున్నాయి. ఇటీవల ఒక రిజిస్ట్రేషన్ సందర్భంగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారం రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల్లో కలకలం రేపింది. తుళ్లూరులో సర్వే నెంబరు 80లో 35.91 ఎకారల చెరువు భూమి ఉంది. చెరువుల్లో నీటి పరిమాణం క్రమేణా తగ్గిపోవడంతో అక్కడ సాగు చేసుకునేందుకు, నివాసానికి ఎసైన్డ్ పద్ధతిలో గతంలో ప్రభుత్వం భూములు కేటాయించింది. అయితే 2018లో సమీకరణ ప్రారంభమైన మూడేళ్ల తరువాత వాటిని అసైన్డ్ భూములుగా చెరువుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఆర్‌సి నెంబరు 4245/2015/ఈ1 ప్రకారం 2018 ఆగస్టు 21వ తేదీన నోటిఫై చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సర్వే నెంబరును అసైన్డ్‌గా ప్రభుత్వం గుర్తించింది.(ఖాతా నెంబరు 0710006). అనంతరం అభివృద్ధి చేసి ప్లాట్లు ఇచ్చే సమయంలో భూమి స్థితిని కూడా మార్చలేదు. ప్లాట్లు వేసి రైతులకు ఇచ్చేయడంతో ఇప్పుడు రెవెన్యూ రికార్డుల్లో సర్వే నెంబరు 80ని చెరువు భూమిగా చూపిస్తోంది. వాస్తవంగా ఒక సర్వే నెంబరులో భూములు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో వాటిని సబ్ డివిజన్ చేయాల్సి ఉంది. అయితే నోటిఫికేషన్ ఉండటంతో దాన్ని సబ్ డివిజన్ చేయకుండానే 2019 ఫిబ్రవరి 13వ తేదీన 65 మందికి రిజిస్ట్రేషన్లు చేసేశారు. అలాగే పిచ్చుకలపాలెంలోనూ సర్వే నెంబరు 87లోనూ ఇదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా చెరువు భూమిని నోటిఫై చేస్తూ 2018 ఆగస్టు 21వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు(ఖాతా నెంబరు 0170007). అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం నడుస్తోంది. గ్రామ పంచాయతీల్లో ఉన్న వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను గుర్తించాలని 2011లో ప్రభుత్వం జిఓ నెంబరు 188 జారీచేసింది. ఇది అమలుకు నోచకపోవడంతో సమాచార హక్కు సమైక్య వేదిక ఆధ్వర్యాన హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనికి 47/2025 నెంబరు కేటాయించింది. దీనిపై విచారించిన కోర్టు జిఓ నెంబరు 188లోని క్లాజ్ 3(సి) ప్రకారం గ్రామ పంచాయతీల్లోని అన్నిశాఖల భూములను గుర్తించాలని పంచాయతీరాజ్ కమిషనర్‌ను ఆదేశించింది. దీంతో అన్ని జిల్లాల్లో తొమ్మిది మందితో హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి భూములస్థితిని గుర్తించడంతోపాటు వాటిని రక్షించాలని ఆదేశించింది. ప్రస్తుతం కేసు విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో భూమి స్థితిని మార్చడం అంత తేలికైన విషయం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నేలపాడు, మందడం, వెలగపూడి వంటి గ్రామాల్లోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి.

అమరావతి కోసం భారీగా సామగ్రి సేకరణ
- జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటు

2

మలివిడత భూసమీకరణపై రైతుల్లో సందిగ్ధత

- 'ఆ'మూడు గ్రామాల్లో పర్యటించిన సిపిఎం నాయకులు

హరిశ్చంద్ర పురంలో రైతులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని నిర్మాణానికి మలివిడత భూములిచ్చే విషయంలో రైతులు సందిగ్ధతలో ఉన్నారున. సిపిఎం బృందం పర్యటనలో ఇది వెల్లడైంది. రాజధాని తుళ్లూరు మండలంలోని పెదపరిమి, హరిశ్చంద్రపురం, వడ్డమాను గ్రామాలలో వ్యవసాయ భూములను భూసమీకరణ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, ఎం రవి బృందం ఆ గ్రామాల్లో మంగళవారం పర్యటించింది. రైతులు, రైతు కార్మికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుళ్లూరులోని ప్రజాసంఘాల కార్యాలయంలో మీడియాతో బృంద నాయకులు మాట్లాడారు. మూడు గ్రామాల్లో సుమారు పది వేల ఎకరాల భూములను తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రాజధాని నిర్మాణానికి తొలివిడత భూ సమీకరణలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చకుండా మళ్లీ భూములు సమీకరించడంపై ఆందోళన చెందుతున్నామని రైతులు తెలిపారన్నారు. ఇచ్చిన హామీల మేరకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు నిర్మాణం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం తదితర హామీలు నేటికీ నెరవేరలేదని, రాజధానికి చట్టబద్ధత కల్పించలేదని, ఈ పరిస్థితిలో భూములు ఇస్తే భవిష్యత్తులో ఎలా ఉంటుందోనన్న ఆందోళన చెందుతున్నారని అన్నారు. రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రెండున్నరేళ్లు పడుతుందని సాక్షాత్తు మంత్రి నారాయణ చెబుతున్నారని, ప్లాట్లు అభివృద్ధి చేయకపోతే రైతుకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. ముందు భూములిచ్చిన రైతుల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. భూములిస్తే ఎన్ని పరిశ్రమలు వస్తాయని, ఎన్ని ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాయో ప్రభుత్వం స్పష్టం చేయడం లేదన్నారు. దీంతో రైతులు, రైతు కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు.

డిఇఒ, డిఎస్ఇఒల బదిలీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెద్దయెత్తున డిఇఒలు, డిఎస్ఇఒలను బదిలీలు చేస్తూ పాఠశాల విద్యాశాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. 13 జిల్లాల్లోని అదనపు బాధ్యతలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుకు ప్రభుత్వం ఆదేశించింది.

వాజ్‌పేయి స్ఫూర్తిని నింపేలా అటల్ సందేశ్ యాత్ర

- మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సిఎం టెలికాన్ఫరెన్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వాజ్‌పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా ఈ నెల 11 నుంచి 25 వరకు బిజెపి తలపెట్టిన 'అటల్ సందేశ్-మోడీ సుపరిపాలన' యాత్రలో కూటమి పార్టీల నేతలు పాల్గొనాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. యాత్రను విజయవంతం చేసేందుకు మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని, ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయన్నారు. వాజ్‌పేయి శత జయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అన్ని శాఖల సమన్వయంతో పనులు

- గోదావరి పుష్కరాలపై సమీక్షలో మంత్రి ఆనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను జయప్రదం చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గోదావరి పుష్కరాల నిర్వహణ, ఏర్పాట్లపై దేవాదాయశాఖ అధికారులతో సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పుష్కరాల సమయంలో కోట్లాది మంది యాత్రికులు పుష్కర స్నానాలకు వస్తారని, వారిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఘాట్‌లో భద్రత-సౌకర్యాల బలోపేతం-శానిటేషన్ చర్యలు, మహిళలకు ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్స్, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరాలు, అగ్నిమాపక, పోలీస్, ఎస్‌డిఆర్ఎఫ్ వంటి అత్యవసర సేవల విభాగాలతో సమన్వయం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్‌లాల్, కమిషనరు రామచంద్రమోహన్, చీఫ్ ఇంజినీర్ శేఖర్, బి పరమేశ్వరప్పతోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జెఎన్‌టియుకెలో బుధవారం నుంచి సౌత్‌జోన్ యూనివర్శిటీ వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయని వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐదు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని యూనివర్సిటీలకు చెందిన 138 జట్లు పాల్గొననున్నాయని చెప్పారు. మొత్తం 2,200 మంది క్రీడాకారులు హాజరుకానున్నారని, ఆదిత్య యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ కళాశాల, జెఎన్‌టియుకెలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు.

సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

- ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత మహాసభల పోస్టర్‌ను రాష్ట్ర కమిటీ నాయకులు ఆవిష్కరించారు. వచ్చే నెల 4న విశాఖలో లక్షలాది మందితో జరిగే మహా ప్రదర్శన, భారీ బహిరంగ సభకు రాష్ట్రంలోని విఒఎలు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని, కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వెలుగు విఒఎలకు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలో కోటి మంది పేద మహిళల అభ్యున్నతి కోసం పనిచేసే విఒఎల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే విఒఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు అఖిల భారత మహాసభలు రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి యూనియన్ సభ్యులందరూ తమ ఇళ్లపై సిఐటియు పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. అనంతరం ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు విజయవాడలోని సెర్ప్ అదనపు సిఇఒ శ్రీరాములు నాయుడును కలిసి వినతిపత్రం అందించారు. విఒఎలకు వేతనాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని, ఆన్‌లైన్ వర్క్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని, రెండేళ్ల స్త్రీనిధి ఇన్సెంటివ్స్ వెంటనే చెల్లించాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. పాలకులు మారినప్పుడల్లా విఒఎల అక్రమ తొలగింపులు పెరుగుతున్నాయని, దీనిని నివారించాలంటే హెచ్ఆర్ పాలసీ అమలు అవసరమన్నారు. ఐడి కార్డులు, యూనిఫాం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రమాదేవి, కె ధనలక్ష్మి, కోశాధికారి ఎ తిరుపతయ్య, ఆవుల నిర్మలమ్మ, ఉమాదేవి, సుభాషిణి, మహేష్, రాణి, రెడ్డప్పరెడ్డి, వెంకటలక్ష్మి, రాజేష్, గోవిందమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

కడప మేయర్ ఎన్నిక నోటిఫికేషన్‌ను సవాల్ చేసిన కేసులో తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

కడప మేయర్ పదవి నుంచి తొలగించడాన్ని సవాల్ చేసిన పిటిషన్ విచారణలో ఉండగానే మేయర్ ఎన్నిక నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయడాన్ని మాజీ మేయర్ కె సురేష్‌బాబు సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

మంగళవారం ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో తీర్పు తర్వాత వెలువరిస్తామని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ప్రకటించారు. పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ పి వీరారెడ్డి వాదిస్తూ, చట్ట వ్యతిరేకంగా మేయర్ పదవి నుంచి సురేష్‌బాబును తొలగించారని, ఈ వివాదం హైకోర్టు తేల్చకముందే మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చెల్లదన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి గడువు 2026 మార్చి 17 వరకు మాత్రమే ఉందని, మున్సిపల్ చట్ట నిబంధనల ప్రకారం పాలక మండలి సభ్యుల కాలపరిమితి ముగియడానికి 6 నెలల ముందు ఎన్నికల నోటిఫికేషన్ జారీకి వీల్లేదని చెప్పారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ న్యాయవాది సన్నపురెడ్డి వివేక్ చంద్రశేఖర్ ప్రతివాదన చేస్తూ, సభ్యుడి ఎన్నికను కాలపరిమితి ముగియడానికి 6 నెలల ముందు ఎన్నికలను నిర్వహించడానికి వీల్లేదని, మేయర్ ఎన్నిక ప్రత్యక్షంగా జరగదు కాబట్టి ఆ నిబంధన వర్తించదన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం కాలపరిమితి ముగిసే ఆరు నెలలకు ముందు కూడా ఎన్నికలు నిర్వహించవచ్చునని చెప్పారు.

2వ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

- దీక్షల ముగింపు సభలో వక్తలు

సభలో మాట్లాడుతున్న ఐద్వా జాతీయ నాయకులు డి రమాదేవి, వేదికపై ఎవి నాగేశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనేక ఏళ్లుగా వైద్యారోగ్య శాఖలో 2వ ఎఎన్ఎంగా పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఐద్వా జాతీయ నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న 2వ ఎఎన్ఎంల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. ఈ పోరాటానికి ఐద్వా మద్దతు ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో ఎపి గవర్నమెంట్ కాంట్రాక్టు 2వ ఎఎన్ఎం యూనియన్ ఆధ్వర్యాన నిర్వహించిన రెండు రోజుల దీక్షలు మంగళవారంతో ముగిశాయి. రెండవ రోజు దీక్షలను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని సర్దుబాటు పేరుతో 2వ ఎఎన్ఎంలను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న వీరిని దూర ప్రాంతాల్లో ఉద్యోగ విధులు అప్పగించడం దారుణమన్నారు. గతంలో మాదిరిగానే యూనిఫాం, అలవెన్సులు చెల్లించాలని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రవీనా జ్యోతి మాట్లాడుతూ.. 2వ ఎఎన్ఎంలు చేస్తున్న వివిధ వర్కులకు సంబంధించి ఇన్సెంటివ్‌లను గతంలో చెల్లించిన విధంగా రూ.2 వేలు చెల్లించాలన్నారు. ఎంటిఎస్‌ను అమలు చేయాలని, ఈలోగా జిఓ 60లో ఇచ్చిన విధంగా రూ.27 వేల వేతనం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, 180 రోజుల చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలని కోరారు. 2014లోగా ఉద్యోగంలో చేరి పనిచేసిన 2వ ఎఎన్ఎంలను యూరోపియన్ స్కీం ఎఎన్ఎంల వలే రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం చేరిన వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలకు యునైటెడ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ కార్యదర్శి సుజాత, యుపిహెచ్‌సి వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నరాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శికి మెయిల్ చేశారు. కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎం స్వాతి, కోశాధికారి ఎం నారాయణ, వివిధ జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

అమరావతి కోసం భారీగా సామగ్రి సేకరణ

- జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర రాజధాని నగరం అమరావకోసం భారీగా నిర్మాణ సామాగ్రి సేకరించనున్నారు. దీనికోసం జిల్లా స్థాయిలో ఒక కమిటీ, రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఈ మేరకు పరిశ్రమలశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. వ్యయభారం ఎక్కువ కాకుండా చూసుకునేందుకు రాజధాని నగరానికి దగ్గరలోని ఐదు జిల్లాల నుంచి మాత్రమే ఈ సామగ్రిని సమకూర్చుకోవాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన కంకర, ఇసుక, రోడ్ మెటల్, ఇతర సామగ్రిని కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచే సేకరించాలని నిర్ణయించారు. దీనికోసం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా గనుల శాఖ అధికారి, సిఆర్‌డిఎ నుంచి ఒక అధికారి, ఆ జిల్లాకు సంబంధించిన ఆర్డీవో, కాలుష్య నియంత్రణ మండలి జోనల్ అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి, సిఆర్‌డిఎ కాంట్రాక్టర్ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర స్థాయి కమిటీలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ చైర్మన్‌గా, గనులశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, అటవీశాఖ, ఐదు జిల్లాల కలెక్టర్లు, ఎస్ఇఐఎఎ నుంచి ఒకరు, కాంట్రాక్టర్లు, ప్రాజెక్ట్ అధికారి నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. కావాల్సిన సామగ్రి ఏ ప్రాంతంలో అందుబాటులో ఉంది, ఎంతవరకు సేకరించాలి, పట్టా భూముల్లో అందుబాటులో ఉంటే ఆ భూములను సేకరించడం వంటి అంశాలపై జిల్లా కమిటీలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానంలో కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కమిటీలు తీసుకుంటున్న చర్యలను ప్రతి 15 రోజులకు ఒకసారి రాష్ట్ర కమిటీ సమీక్షించాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ఉన్న సంబంధిత శాఖలతో రాష్ట్ర కమిటీ చర్చించాల్సి ఉంటుంది. ఇందులోనే ప్రకాశం బ్యారేజిలో పూడిక తీతను కూడా ఒక అంశంగా చేర్చారు.

'వక్ఫ్ బోర్డు' చట్టబద్ధతపై పిటిషన్

అమరావతి: రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏర్పాటు చట్టబద్ధతను తేల్చాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బోర్డు ఏర్పాటు ఛైర్మన్ ఎన్నికను ప్రశ్నిస్తూ కడప జిల్లాకు చెందిన న్యాయవాది షేక్ ఆరీఫ్ పిటిషన్ వేశారు. వక్ఫ్ యాక్ట్ ప్రకారం బోర్డులో ఎన్నికైన సభ్యుల సంఖ్య నామినేటెడ్ మెంబర్స్ కంటే ఎక్కువ ఉండాలన్నారు. కొత్త చట్టంలో ముగ్గురు సభ్యులే ఎన్నికవుతారని, ఎనిమిది మంది నామినేట్ అవుతారని, ఇది చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు.

'పోలవరం' గిరిజన జిల్లాలో కలపాలి

- జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యాన ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్ (పోలవరం)

నూతనంగా ఏర్పాటు చేయబోయే పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ జిల్లా సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఏలూరు జిల్లా వేలేరుపాడులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి కార్యక్రమానికి విచ్చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును జిల్లా సాధన కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతం, నాన్ షెడ్యూల్డ్‌లో ఉన్న ఆదివాసీ గ్రామాలను కలిపి పోలవరం జిల్లాగా ప్రకటించేలా కృషి చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు ధర్మాల రమేష్, మడివి దుర్గారావు, ఊకె ముత్యాలరావు, సోడే సీతారామయ్య, మోహన్, ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకటించిన పోలవరం జిల్లా

పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు వినతిఅందిస్తున్న జిల్లా సాధన కమిటీ నేతలు

ఏలూరు ఏజెన్సీ ప్రజలను నిరాశపర్చిందన్నారు. ఆనాడు పోలవరం నిర్వాసిత ప్రాంతాన్ని ఒక జిల్లాగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ఉల్లంఘించినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి రమేష్, పాయం సత్యం తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం పేరుతో ఏర్పడే జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం సచివాలయ పరిధిలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో మండల కార్యదర్శి ఎస్ సీతారామయ్య మాట్లాడారు. అనంతరం రీసర్వే డిటి పెద్దిరాజుకు వినతిపత్రం అందజేశారు.

'పరకామణి' చోరీ కేసులో సిఐడి అదనపు నివేదిక

- నేడు విచారిస్తామన్న హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

తిరుమల శ్రీవారి పరకామణిలో చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్న వ్యవహారంపై హైకోర్టుకు సిఐడి అదనపు నివేదిక సమర్పించింది. పరకామణిలో రూ.72 వేల విలువైన 900 డాలర్ల చోరీ కేసును రాజీ చేసుకోవడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ మంగళవారం విచారించారు. సిఐడి సీల్డ్ కవర్‌లో అందజేసిన నివేదిను చదివిన న్యాయమూర్తి తదుపరి విచారణ బుధవారం చేపడతామని ప్రకటించారు. పరకామణిలో చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడానికి ఉన్న చట్టబద్ధతను చీఫ్ జస్టిస్ ఆధ్వర్యాన బెంచ్ సుమోటోగా విచారణ చేస్తున్న నేపథ్యంలో సిఐడి అదనపు నివేదిక ప్రతులను ఆ బెంచ్ ముందుంచాలని ఆదేశించారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు జరపాలని ఎసిబిని గతంలోనే హైకోర్టు ఆదేశించింది. లోక్ అదాలత్ జారీ చేసిన రాజీ ఉత్తర్వుల చట్టబద్ధతను సిజె బెంచ్ తేల్చాలని కూడా ఆదేశించింది. నివేదిక సమర్పించాలని సిఐడి డిజి, ఎసిబి డిజిని గతంలోనే ఆదేశించిన నేపథ్యంలో సిఐడి అదనపు నివేదికను సమర్పించింది.

స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్య నిపుణులతో టాస్క్‌ఫోర్స్

- అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు భవిష్యత్తులో దీన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడిన వారికి అందుతోన్న వైద్యసహాయంపై సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను దూరం చేయాలని, నిరంతరం చైతన్యం నింపాలన్నారు. మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని, అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు, ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. చనిపోయిన 9 కేసుల్లోనూ కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని, స్క్రబ్ టైఫస్ వల్లే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్యశాఖ సెక్రటరీ సౌరబ్‌గౌర్, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండ్యన్, ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఒ దినేష్‌కుమార్, ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ గిరీశా పాల్గొన్నారు.

అన్ని మండలాల్లో జన ఔషధి దుకాణాలు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

త్వరలోనే అన్ని మండలాల్లో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యాన జన ఔషధి మందుల దుకాణాలను ఏర్పాటు చేయనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకు అవసరమైన చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.11.12 కోట్ల వ్యయంతో నిర్మించిన 11 ఔషధ పరిపాలనా భవనాలు, పరీక్షా కేంద్రాలను మంగళగిరి నుంచి వర్చువల్‌గా ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలోని విజయవాడ ఔషధ పరీక్షా కేంద్రంలో ఏడాదికి 4 వేల మందుల నమూనాల నాణ్యత పరీక్షిస్తున్నారని, కొత్తగా ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలతో మొత్తం 13 వేల నమూనాలను పరీక్షించే అవకాశం లభిస్తుందన్నారు. ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖలో ఖాళీగా ఉన్న ఎనలిస్టుల పోస్టులతోపాటు మరికొన్నింటిని మెడికల్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆకస్మికంగా ఏకకాలంలో తనిఖీలు చేస్తే 152కు 148 మందుల దుకాణాల్లో ఏదో ఒక లోపం కనిపించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా శాఖ డైరెక్టర్ ఎంపిఆర్ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాడేరు వైద్య కళాశాలకు 100 ఎంబిబిఎస్ సీట్లు

పాడేరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి పూర్తి స్థాయిలో 100 ఎంబిబిఎస్ సీట్లకు ప్రవేశాలకు జాతీయ వైద్య మండలి అనుమతించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైద్యారోగ్యశాఖ పనితీరుపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 50 సీట్లు కోల్పోవడం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల మధ్య సమన్వయం లోపంతోనే ఈ పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం పిపిపి విధానంలో చేపడుతున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల వైద్య కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాజధానిలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

రెండున్నరేళ్లలో రైతుల ప్లాట్లలో మౌలిక సదుపాయాలు

- రాజధానిలో మంత్రి నారాయణ పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ అన్నారు. 11, ఎనిమిది జోన్లలో మినహా రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాలలోని ప్లాట్లలో మౌలిక సదుపాయాలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏడాదిలో ప్లాట్లలో మౌలిక సదుపాయాలు చాలా వరకు కల్పించడం జరుగుతుందని, రెండేళ్లన్నరలో రైతులకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రాజధానిలోని సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులు, గుంటూరు ఛానల్‌పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, రైతుల ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన పనులు, ప్లాట్లలో హద్దురాళ్లు ఏర్పాటు తదితర అంశాలను మంగళవారం మంత్రి నారాయణ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీడ్ యాక్సిస్ రహదారిని మంగళగిరి రహదారికి అనుసంధానించి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అవసరమైన ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసమీకరణ చేపడతామని, భూములిచ్చిన లంక, అసైన్డ్ రైతుల సమస్యను వచ్చే మంత్రివర్గ సమావేశంలో పరిష్కరిస్తామని చెప్పారు. 66 వేల ఫ్లాట్స్‌లో ఏడు వేల ఫ్లాట్స్ మాత్రమే రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉందన్నారు. రోజుకు 30 నుంచి 60 మంది రైతులు రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారని తెలిపారు. 450 మంది రైతులకు ఇవ్వాల్సిన 1891 ప్లాట్లకు చెందిన కుటుంబ సభ్యుల మధ్య సమస్యలు ఉన్నాయని, రైతులు ముందుకొచ్చి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్‌పర్సన్ డి లక్ష్మీపార్థసారథి, సిఆర్‌డిఎ అధికారులు, ఇంజనీర్లు ఉన్నారు.

ఏలూరు ఆర్‌టిసి డిపో ఆయిల్ బంక్‌లో అవినీతిపై సమగ్ర విచారణ

- ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్స్ ఎత్తివేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏలూరు ఆర్‌టిసి డిపోలో ఆయిల్ బంక్‌లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంబంధం లేని ఉద్యోగుల నుంచి వసూలు చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని, ఏలూరు పెట్రోల్ బంక్ విధులతో సంబంధం లేని ఉద్యోగుల సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో సంబంధం లేని 9 మంది నుంచి సుమారు రూ.50,30,563 వసూలు చేసి అసలు బాధ్యులను వదిలి వేశారన్నారు. పెట్రోల్ బంక్‌ను పర్యవేక్షించాల్సిన ప్రధాన బాధ్యులైన ఏలూరు జిల్లా ప్రజారవాణా అధికారి వరప్రసాద్, జోనల్ మేనేజరు విజయరత్నం అమాయకులను బెదిరించి డబ్బులు కట్టించుకున్నారని, సంబంధం లేని ఉద్యోగులు డబ్బులు కట్టలేదని అక్రమంగా ప్రమాణాలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారన్నారు. ఈ అవకతవకలకు ఎటువంటి సంబంధం లేని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎంఎస్ రావు, మెకానికల్ ఫోర్‌మెన్‌ను అన్యాయంగా సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే సస్పెన్షన్‌లను బేషరుతుగా ఉపసంహరించుకుని వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏలూరు, రాజంపేట పెట్రోల్ బంక్‌ల దోషుల నుంచి రికవరీ చేయించాలని, ప్రభుత్వం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇద్దరు పోలీస్ కస్టడీకి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో పోలీసులు మరో ఇద్దరిని ఇఇ సుబ్రమణ్యం, అజయ్‌కుమార్ సుగంధిలను తమ కస్టడీలోకి తీసుకున్నారు. కల్తీ నెయ్యి కేసులో ఈ పరిణామం కీలక మలుపుగా పరిగణించబడుతోంది. టిటిడికి సరఫరా అవుతున్న నెయ్యి నాణ్యతపై తలెత్తిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ లోతైన విచారణ జరుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది యాత్రికుల నమ్మకాన్ని చూరగొన్న టిటిడిలో ప్రసాదాలు, ఆలయ కార్యకలాపాలకు వినియోగించే నెయ్యి నాణ్యత విషయంలో కల్తీ ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళన కలిగించింది.

బాలికపై ఆటో డ్రైవర్ అత్యాచారం

- నిందితునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఇంటర్ విద్యార్థినిపై ర్యాపిడో ఆటో డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు... తిరుపతిలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ విద్యార్థిని ప్రైవేటు హాస్టల్లో ఉంటోంది. ఓ హాస్టల్ నుండి మరొక హాస్టల్‌కు షిఫ్ట్ అయినప్పుడు ఆన్‌లైన్‌లో ఆటోను బుక్ చేసుకుంది. తరువాత ఫోన్‌లో పరిచయం పెంచుకొన్న ఆటో డ్రైవర్.. బాలికను రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బయట చెబితే చంపేస్తానంటూ విద్యార్థినిని బెదిరించాడు.తన స్నేహితురాలితో కలిసి బాలిక అలిపిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడుపై మంగళవారం పోక్సో యాక్ట్ 2012 కింద కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు

పదో తరగతి విద్యార్థినికి గర్భం

- వరుసకు బావే అఘాయిత్యం...

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గర్భిణి అయిన ఘటన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని అంకన్నగూడెంలో వెలుగుచూసింది. బుట్టాయగూడెం మండలం మోతుగూడేనికి చెందిన బాలిక గిరిజన ఆశ్రమ వసతి గృహంలో పదో తరగతి చదువుతోంది. సోమవారం ఇంటి నుంచి హాస్టల్‌కు వచ్చిన బాలిక మంగళవారం అనారోగ్యానికి గురవడంతో సిబ్బంది ఆస్పత్రికి తరలించి పరీక్షలు చేయించగా ఏడు నెలల గర్భిణిగా వైద్యులు తెలిపారు. వరుసకు బావయ్యే వ్యక్తి బాలిక మెడలో తాళి కట్టి కొంత కాలంగా అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఐటిడిఎ పిఒ రాములు నాయక్ వసతిగృహానికి చేరుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం బాధిత బాలిక జంగారెడ్డిగూడెంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు.

బాలోత్సవంతో సృజనాత్మకత

- బాల్యం మధురమైన జ్ఞాపకం : మంత్రి దుర్గేష్
- కళా ప్రదర్శనలకు అపూర్వ స్పందన

అమరావతి బాలోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - యంత్రాంగం

పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకు బాలోత్సవం తోడ్పడుతుందని రాష్ట్ర సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలోనూ బాల్యం మధురమైన జ్ఞాపకమని, చిన్నారులను స్వతంత్ర భావాలతో ఎదగనించినప్పుడే వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగు చూస్తుందన్నారు. విజయవాడ, కర్నూలు, విశాఖలో మంగళవారం ఘనంగా బాలోత్సవాలు ప్రారంభమయ్యాయి. వ్యాస రచన, వక్తృత్వ, కథా రచన, శాస్త్రీయ నృత్యం, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలాపన, జానపద గీతాలాపన, లఘునాటికలు, విచిత్ర వేషధారణ, పలు పోటీలను నిర్వహించారు. వివిధ అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన అమరావతి బాలోత్సవం ఎనిమిదవ పిల్లల పండుగను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. జాతీయ పతాకంతో పాటు అమరావతి బాలోత్సవం పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. దుర్గేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు అన్ని జిల్లాలోనూ మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తామన్నారు. విద్యా రంగంలో నూతన ఒరవడులకు పునాదులు వేస్తున్నామని తెలిపారు. తమ ఆలోచనలను చిన్నారులపై బలవంతంగా రుద్దవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మూడు రోజులపాటు కొనసాగే బాలోత్సవంలో ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన 300 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా 15 వేల మందికిపైగా విద్యార్థులు పాల్గొననున్నారు. విశిష్ట అతిథిగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు హాజరయ్యారు. ఎస్‌బిఐ జోనల్ ఆఫీసర్ సూర్యప్రకాష్, అమరావతి బాలోత్సవం ప్రతినిధులు ఎస్‌పి రామరాజు, పి.మురళీకృష్ణ, నాగళ్ల విద్యా కన్నా తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో ఐదవ కర్నూలు బాలోత్సవం ప్రారంభమైంది. బాలోత్సవం అధ్యక్షులు జంధ్యాల రఘుబాబు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో బాలోత్సవం గౌరవాధ్యక్షులు జి.పుల్లయ్య మాట్లాడుతూ.. తరగతి గదిలోని చదువు పరీక్ష కోసమేనని, ప్రపంచాన్ని చదవాలంటే మనుషులతో కలవాలని, ఇలాంటి ఉత్సవాలు అలాంటి అవకాశాలను కల్పిస్తాయన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర శర్మ మాట్లాడుతూ.. పిల్లలో ఆత్మస్థైర్యాన్ని బాలోత్సవం పెంపొందిస్తుందన్నారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయ మాట్లాడుతూ...పిల్లలకు విద్యతో పాటు సామాజిక అంశాలను నేర్పించాలనేదే బాలోత్సవం లక్ష్యమన్నారు. దాదాపు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశాఖలోని సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం ప్రైమరీ స్కూల్లో మూడవ విశాఖ బాలోత్సవాన్ని డిఇఒ ఎన్.ప్రేమకుమార్ ప్రారంభించారు. మొదటి రోజు అకడమిక్, కల్చరల్‌కు సంబంధించి 27 కార్యక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ.. ఇంతమంది పిల్లలను ఒకే చోట చూడడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్‌నేషనల్ 3020 డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ వై. కల్యాణ్ చక్రవర్తి, రోటరీ విశాఖవ్యాలీ చైర్మన్ ఎంవి జానకీరామ్, సెయింట్ ఆంథోనీ హైస్కూల్ ఫాదర్ పి.రత్నకుమార్ పాల్గొన్నారు.

గోదావరి డెల్టాకు పూర్వ వైభవం

- డెల్టా ముంపుపై లైడార్ సర్వే
- మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరి డెల్టా ముంపు సమస్యను పరిష్కరించడంతోపాటు ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

గోదావరి డెల్టాలో ముంపు నివారణకు అవసరమైన లైడార్ సర్వేకు రూ.13.4 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో మంగళవారం గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. డిసెంబర్ నెలకు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్యపై లాకులు, గేట్లు మరమ్మతులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో డెల్టా ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆధునీకరణ పనులు నిలిపేయడంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. పూడికతీత చేయకపోవడంతో పొలాలన్నీ ముంపునకు గురై ధాన్యాగారంగా ఉండాల్సిన గోదావరి మొదటి పంట వేసుకోలేని పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై లైడార్ సర్వే నిర్వహించి సమగ్ర అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే ధవళేశ్వరం గేట్లు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సిలు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్ బోల్తా

- ఆయా, పది మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - పెరవలి (తూర్పు గోదావరి జిల్లా)

తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రులో ఓ ప్రయివేటు పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఆయాతో పాటు పది మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు కథనం ప్రకారం... ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో జ్యోతి కాన్వెంట్ స్కూల్ బస్సు ఎప్పటిలానే మంగళవారం చుట్టుపక్క గ్రామాల్లోని విద్యార్థులను, ఆయా పద్మావతిని ఎక్కించుకుని పెరవలి మండలం తీపర్రుకు చేరుకుంది. అక్కడ ఏటిగట్టు వద్ద విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం బస్సును వెనక్కి తిప్పేందుకు డ్రైవర్ ప్రయత్నించగా బ్రేకులు వదిలేయడంతో బోల్తా పడింది. వెంటనే స్థానికులు గమనించి విద్యార్థులను బస్సులోనుంచి కిందకు దించేశారు. ఈ ప్రమాదంలో ఆయా పద్మావతి కాలికి, పది మంది విద్యార్థులకు స్వల్పంగా గాయాలయ్యాయి. ఆయాను పశ్చిమగోదావరి జిల్లా తణుకు ప్రభుత్వాసుపత్రికి, విద్యార్థులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం పిల్లలను వారి తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులూ ప్రాణాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

- పట్టణంలో విద్యార్థుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - రాజంపేట (కడప జిల్లా)

పాత బస్టాండ్ కూడలిలో నినాదాలు చేస్తున్న విద్యార్థులు

రాజంపేట జిల్లా కేంద్రం సాధించడమే తమ అంతిమ లక్ష్యమని, జిల్లా సాధించే వరకూ పోరాటం ఆగదని విద్యార్థులు, జెఎసి నేతలు స్పష్టం చేశారు. మంగళ వారం కడప జిల్లా రాజంపేటలోని వివిధ పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ర్యాలీగా పాత బస్టాండ్ కూడలి వద్దకు చేరుకుని 'రాయచోటి వద్దు.. రాజంపేట ముద్దు' అంటూ నినాదాలు చేశారు. రాజంపేట పట్టణం విద్యార్థుల గర్జనతో దద్దరిల్లింది. పాత బస్టాండ్‌లోని కడప, తిరుపతి ప్రధాన రహదారిలో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా విద్యార్థులు, జెఏసి నేతలు మాట్లాడుతూ అనాదిగా పాలకుల నిర్లక్ష్యంతో వెనకబడిపోయిన రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటిస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కంటి తుడుపు చర్యలు తమకు వద్దని, రాజంపేట జిల్లా కేంద్రమే అంతిమ పరిష్కారమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, జెఎసి నాయకులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, తరిగోపుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తామర పురుగు ఉధృతిపై నివేదిక

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిర్చి పంటపై విస్తృతంగా కనిపిస్తున్న నల్ల తామర పురుగు ఉధృతిపై నివేదిక అందించాలని అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ కె శ్రీనివాసులుతో ఈ అంశంపై మంగళవారం ఫోన్లో మాట్లాడారు. రైతులకు ఎలాంటి నష్టం లేకుండా తామర పురుగు తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, పురుగు ప్రభావం ఉన్న ప్రాంతాలకు శాస్త్రవేత్తలను వెంటనే పంపాలన్నారు. మందులు పిచికారీ, శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులకు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేయాలని సూచించారు. 2021 నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మిరప పంటపై నల్ల తామర పురుగు దాడి జరుగుతుండటంతో, ఈ సమస్యపై గ్రామ స్థాయిలో అవగాహన, రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శనలు చేపట్టి రైతులకు ప్రత్యక్షంగా సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా తామర పురుగు నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రికి ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు వివరించారు. అనంతరం శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ.. ఈ పురుగు నివారణకు డాక్టర్ వైఎస్ఆర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. వేసవిలో దుక్కులు లోతుగా దున్నడం, ఎకరాకు 200 కేజీల వేప చెక్కను చివరి దుక్కిలో వేయడం, సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడటం, పంట మార్పిడి, పచ్చిరొట్ట పైరును వేసుకోవడం, రైతులు సామూహికంగా ఎకరాకు 40 నుంచి 50 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేప సంబంధిత పురుగు మందులైన వేప నూనె తగు మోతాదులో నీటిలో కలిపి పిచికారీ చేయడం, సిఫార్సు చేసిన పురుగు మందులు వినియోగం వంటి చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు.

డ్వాక్రా మహిళ ఆత్మహత్యాయత్నం

- వెలుగులోకి మరో యానిమేటర్ కుంభకోణం!
- ఐద్వా నిరసన

ప్రజాశక్తి - ఆకివీడు (పశ్చిమగోదావరి జిల్లా

స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) యానిమేటర్ తమ గ్రూపును మోసం చేసిందని తెలిసి మనస్తాపంతో గ్రూపులోని ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. యానిమేటర్ల మోసాల పరంపరలో రోజుకో కొత్త అంశం వెలుగు చూస్తోంది. నాలుగు రోజులుగా పశ్చిమగోదావరి జిల్లాలో మండల కేంద్రమైన సంతపేటలోని 40 గ్రూపులను మోసం చేసి పరారైన యానిమేటర్ సుధ కథ నడుస్తుండగా మంగళవారం మరో యానిమేటర్ మోసం వెలుగులోకి వచ్చింది. స్థానిక సమతా నగర్‌లోని 30 గ్రూపులకు సంబంధించి యానిమేటర్ హేమలత అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. మూడు గ్రూపులకు చెందిన సుమారు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలు మాయమయ్యాయని గ్రూపు సభ్యులు తెలిపారు. వారిలో చెంచుల గ్రూపులు రెండు మోసానికి గురయ్యాయి. మొత్తం గ్రూపులను పరిశీలిస్తే రూ. కోటిపైనే కుంభకోణం వెలుగు చూడొచ్చని అంటున్నారు. ఈ కుంభకోణం నేపథ్యంలో సమతానగర్‌లోని ఝాన్సీ గ్రూపునకు చెందిన సభ్యురాలు వి లత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. రూ.రెండు లక్షలు పోయాయని తెలియడంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని గ్రూపు సభ్యులు చెబుతున్నారు. లతను స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి, అక్కడ నుండి భీమవరం ఆస్పత్రికి తరలించాలని తెలిసింది. ప్రస్తుతం ఆరోగ్య ఆమె పరిస్థితి నిలకడగా ఉందని చెబుతున్నారు.

పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి : ఐద్వా

డ్వాక్రాలో జరిగిన భారీ మోసాన్ని నిరసిస్తూ ఐద్వా నేతలు బ్యాంకు వద్ద మంగళవారం నిరసన తెలిపారు. డ్వాక్రా సభ్యులు భారీగా నష్టపోయారని, ఇంత నష్టం ఒక యానిమేటర్ల వల్ల సాధ్యమేనా అని బ్యాంకు మేనేజర్ రమేష్‌ను ఐద్వా జిల్లా అధ్యక్షులు సందక ఉదయ కుమారి, డోకల లక్ష్మి, డి కల్యాణి ప్రశ్నించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరగాలని, నష్టపోయిన డ్వాక్రా మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తిరుపతి - సాయినగర్ మధ్య షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి - సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్‌గా కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమన్న జెండా ఊపి ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులు ఎం.రఘునాథ్‌రెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. వి.సోమన్న మాట్లాడుతూ తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర యాత్రికులకు చారిత్రాత్మక దినమన్నారు. తిరుపతి, షిర్డీ ఇపుడు నెల్లూరు, గుంటూరు, సికింద్రాబాద్, బీదర్, మన్మాడ్ వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో 31 స్టాప్‌లతో ప్రత్యక్ష రైలు ద్వారా అనుసంధానించామన్నారు. ఈ కొత్త రైలు మహారాష్ట్ర, ఉత్తర కర్నాటక, సికింద్రాబాద్ నుంచి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇపుడు 73 అమృత్ స్టేషన్లు ఉన్నాయన్నారు

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి, ఏలూరు వారి కోర్టులో

E.P.No.214/2025
O.S.32/2014

Between:
గుత్తికొండ రాము మరియు యింకొకరు ...DHrs
మరియు
మల్లారపు సోమశేఖర్ ...JDr

To.
మల్లారపు సోమశేఖర్, S/o.(లేటు) రామారావు,
ఫ్లాటు నం.TF-1, D.No.6-15-48/1, 4th Floor,
ఈస్ట్‌సాయి చల్లమ్మరెసిడెన్సీ,
ఈస్ట్ పాయింట్ కాలనీ, విశాఖపట్నం-530017,
సెల్: 9849027540.

పై నంబరు E.P గ్రంథంలో ది.3-11-2023 తేదీన జారీ కాబడిన O.S.No.32/2014 దావాలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం మీ మీద E.P దాఖలు చేసినందున యిందు విషయమై మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖంగా నోటీసు అమలుకు ఆర్డరు అయివున్నది. కావున వాయిదా తేది. 16-12-2025న ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గానీ ప్లీడరు గారి ద్వారా కానీ హాజరవగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

జి.వి.నాగేశ్వరరావు
న్యాయవాది, ఏలూరు.

స్నేహితుల మధ్య ఘర్షణ

- ఒకరి హత్య

ప్రజాశక్తి - బుక్కరాయసముద్రం (అనంతపురం జిల్లా)

స్నేహితుల మధ్య మొదలైన ఘర్షణ ఒకరి హత్యకు దారి తీసింది. ఈ ఘటన అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో మంగళవారం వెలుగు చూసింది. బుక్కరాయసముద్రం సిఐ కె.పుల్లయ్య కథనం ప్రకారం... బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ వీరభద్ర కాలనీకి చెందిన సిపిఐ మాజీ కాలనీ సెక్రెటరీ ఆంజనేయులు కుమారుడు సాయిచరణ్ (20), తాడిపత్రి బుగ్గకు చెందిన సంతోష్ స్నేహితులు. వీరిద్దరూ అనంతపురం పాతూరు కాయగూరల మార్కెట్లో హమాలీలుగా పనిచేస్తున్నారు. గత వారం వీరిద్దరూ అయ్యప్ప స్వామి మాలలు వేసుకున్నారు. ఈ నెల 6వ తేదీన వీరిద్దరూ మరో స్నేహితుడు ధనరాజ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై రెడ్డిపల్లి గ్రామ సమీపాన ఉన్న బావి వద్దకు స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తున్న సమయంలో సాయి చరణ్, సంతోష్ మధ్య పాత సమస్యల నేపథ్యంలో గొడవ ప్రారంభమైంది. ఈ ఘర్షణ ఎక్కువై ఒకరికొకరు వారు ధరించిన అయ్యప్ప మాలలను తెంపుకున్నారు. ఈ సమయంలో బావి నీటిలో ఉన్న సాయిచరణ్‌ను సంతోష్ రాళ్లతో విచక్షణారహితంగా కొట్టాడు. తీవ్ర గాయాలపాలైన సాయిచరణ్‌ను అక్కడే వదిలేసి సంతోష్, ధనరాజ్ ఇద్దరు వాహనంపై వెళ్లిపోయారు. సోమవారం రాత్రి సంతోష్, ధనరాజ్‌లిద్దరూ ఏమీ తెలియనట్టు సాయిచరణ్ బావి వద్ద పడి ఉన్నాడని గ్రామస్తులు, కుటుంబ సభ్యులకు తెలిపారు. అప్పటికే ఈ విషయం తెలుసుకున్న పోలీసులు బావి వద్దకు వెళ్లి చూడగా నీటిలో సాయిచరణ్ మృతదేహం తేలియాడుతూ కన్పించింది. తమను ఎక్కడ పట్టుకుంటారో అన్న భయంతో సంతోష్, ధనరాజ్ అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్-2 రాతి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలకమైన గ్యాప్-2 పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎగువ ప్రాంతంలో రాళ్లుపరిచే పనులను జలవనరుల శాఖాధికారులు, మేఘా ఇంజనీరింగ్, ఇన్‌స్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) ప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. ఇప్పటికే గ్యాప్-2 దిగువ ప్రాంతంలో భూమి పటిష్టపరిచిన తర్వాత రాళు పరిచే పనులు జరుగుతుండగా, మంగళవారం ఎగువ భాగంలోనూ అదే ప్రక్రియను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా డిఇఇలు డి శ్రీనివాస్, వెంకటరమణ, ప్రేమ్‌చంద్, ఇఐఎల్ జిఎం ఎ గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. నిర్ణీత గడువు లోపే ప్రాజెక్టును పూర్తి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్యాప్-2 ఎగువ, దిగువ ప్రాంతాల్లో భూమిని పటిష్టపరచడం, రాళ్ల పరచడం సహా డయాఫ్రామ్ వాల్ రెండువైపులా మట్టి నింపే పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని వారు వివరించారు. గ్యాప్-1 లోనూ షెడ్యూల్ ప్రకారం పనులు జరుగుతున్నాయని తెలిపారు.

'గీతం'లో దక్షిణాది రాష్ట్రాల టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- మధురవాడ (విశాఖపట్నం)

అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్ టెన్నిస్ (టిటి) పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మహిళల విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. క్రీడాకారులను గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తీక్, గీతం సెక్యూరిటీ విభాగాధిపతి కె మధు, సీనియర్ అధికారి హేమంత్‌బగ్గా, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె తపశ్వి పరిచయం చేసుకున్నారు. పోటీలలో కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణ, కేరళ నుంచి ఏడు జట్లు, పాండిచ్చేరి నుంచి రెండు జట్లు చొప్పున పాల్గొన్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీలలో విజేతలను తెలంగాణలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక చేస్తారు. విశాఖపట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో ఎఐయు నిబంధనలకు అనుగుణంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

జెఎన్‌టియు జట్టుపై గీతం జట్టు విజయం

మొదటి రోజు జరిగిన పోటీలలో ఆతిథ్య గీతం మహిళా జట్టు జెఎన్‌టియు జట్టుపై 3-0తో విజయం సాధించింది. మరో 15 జట్లు 3-0 స్కోరుతో గెలుపొందాయి. గీతం క్రీడాకారిణిలు పి హసిని, మోహిత గాయత్రి, అనన్య పాండే, బి హసిని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జట్టు కోచ్‌గా దినేష్ కుమార్ వ్యవహరించారు. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం, అన్నామలై విశ్వవిద్యాలయం మధ్య, విజ్ఞాన విశ్వవిద్యాలయం ఎమెట్ విశ్వవిద్యాలయం మధ్య జరిగిన పోటీలు ఏ విధమైన ఫలితం తేలకుండా 0-0తో ముగిశాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం
ఫారం నెం.VI (ఎ)

Ref: B1/140/2025 ది.09-12-2025

(2013, భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ (19), సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, అయ్యవారి పోలవరం గ్రామముల నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్.పురం మండలం, చింతరేగులపల్లి గ్రామములోని పిడిఎఫ్ లకు, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి ఇండ్ల స్థలాల భూమిని కేటాయించు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. చింతూరు, ఆర్అండ్ఆర్ అధికారి, చింతూరు యూనిట్, చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు భావించినందున, 2013, భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పున:స్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10-05-2020వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక, యూనిట్-1, చింతూరు వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక, యూనిట్-1, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు మండలం: జంగారెడ్డిగూడెం గ్రామం: అయ్యవారి పోలవరం

క్రమ సంఖ్య	సర్వే నెంబరు	భూసేకరణ క్రింది విస్తీర్ణం య.సెం.	భూమి తరగతి	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు కట్టడములు ఇతరముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10
1	133-4	1.47	G.W	పసుమర్తి సత్తిరాజు S/o. అప్పారావు	133/4	133/3	156/2	132	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, బోరు, 20 కొబ్బరి మొక్కలు
2	133-4	1.46	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o. అప్పారావు	దర్భగూడెం గ్రామ సరిహద్దు	133/4	156/1A, 156/1B	132, 133/3	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, 25 కొబ్బరి మొక్కలు
3	156-1A	0.96	G.D	పసుమర్తి పాపారాయుడు S/o. అప్పారావు	156/1B	156/2	156/1B	133/4	పామాయిల్ తోట
4	156-1B	5.00	G.D	పసుమర్తి పాపారాయుడు S/o. అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3A	156/1C	156/2, 156/1A	పామాయిల్ తోట, బోరు
5	156-1C	1.65	G.D	పసుమర్తి పాపారాయుడు S/o. అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3B	156/3C	156/1B	పామాయిల్ తోట, వినియోగంలో లేని బోరు
6	156-1C	1.35	G.D	పసుమర్తి వల్లిక శ్రీ W/o. అశోక్‌కుమార్	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3B	156/3C	156/1B	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట
7	156-2	0.13	G.W	పసుమర్తి సత్తిరాజు S/o. అప్పారావు	156/2	156/4B	156/4B	133/4	పామాయిల్ తోట
8	156-2	0.40	G.W	పసుమర్తి పాపారాయుడు S/o. అప్పారావు	156/1A	156/4A	156/1B	133/4	పామాయిల్ తోట
9	156-2	3.35	G.W	పసుమర్తి పద్మ గీత D/o. సత్తిరాజు	156/1A	156/4A	156/1B	133/4	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట
10	156-3A	0.96	G.W	పసుమర్తి మాధవి D/o. ఏడుకొండలు	156/1B	156/3B	156/4B	156/4B	పామాయిల్ తోట
11	156-3B	2.00	G.W	పసుమర్తి పద్మ గీత D/o. సత్తిరాజు	156/1C	156/12	156/3C	156/4B	2 సంవత్సరాల వయసు గల పామాయిల్ తోట, బోరు
12	156-3C	5.00	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o. అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/12	156/3D	156/1C, 156/3B	పామాయిల్ తోట, బోరు, 64 కొబ్బరి మొక్కలు
13	156-3D	6.80	G.W	పసుమర్తి ఏడుకొండలు S/o. అప్పారావు	తాడువాయి గ్రామ సరిహద్దు	156/12	తాడువాయి గ్రామ సరిహద్దు	156/3C	పామాయిల్ తోట, బోరు,
14	156-4A	0.16	G.W	పసుమర్తి పాపారాయుడు S/o. అప్పారావు	156/2	156/4B	133/3	156/2	పామాయిల్ తోట
15	156-4B	4.04	G.W	పసుమర్తి మాధవి D/o. ఏడుకొండలు	156/2	156/5	156/3B	133/4	పామాయిల్ తోట
	మొత్తం:	34.73							

సం/- జి.బాలకృష్ణ రెడ్డి,
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు

సం/- యస్.సరళావందనం, భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

సంపాదకీయం

ముదావహం

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, అమెరికా పశ్చిమ దేశాలుసహా పలు దేశాలు కట్టకట్టుకుని ప్రత్యర్థికి కొమ్ముకాస్తున్నా... నేనున్నానంటూ కష్టసమయాల్లో భరోసా ఇచ్చిన విశ్వసనీయ మిత్రదేశం రష్యాతో ఇండియా సంబంధాలు మరింత దృఢం కావడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశ రక్షణతోపాటు అనేక రంగాల్లో భరోసా ఇచ్చి, అమెరికా ఆగడాలను నిలువరించేందుకు అండగా నిలిచిన చరిత్ర సోషలిస్టు సోవియట్ యూనియన్‌ది. అనంతర కాలంలో పుతిన్ రష్యా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత... ఇరు దేశాలు తమ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించి ఈ ఏడాది అక్టోబర్‌కు 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం వాటి దృఢ నిశ్చయానికి ప్రతీక. తాజాగా ఢిల్లీ వేదికగా జరిగిన 23వ శిఖరాగ్ర సదస్సులో ఇరు దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ముందుకు రావడం ముదావహం. 6,870 కోట్ల డాలర్లుగా ఉన్న ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 10వేల కోట్ల డాలర్లకు తీసుకెళ్లాలన్న ఆకాంక్ష సరైనదే.

ప్రధాని నరేంద్రమోడీ అనుంగు మిత్రుడు ట్రంప్ అమెరికాలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయింది. ఉక్రెయిన్‌ను ఎగదోసి రష్యాతో యుద్ధానికి కారణమైన అమెరికా, దాని మిత్ర దేశాలు... ఆ తరువాత అనేక ఆంక్షలు విధించి, డాలర్‌తో మారకాన్ని స్తంభింపజేశాయి. ఈ తరుణంలో రష్యా రాయితీపై భారత్‌కు ముడిచమురును విక్రయిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఈ వాణిజ్యమే కారణమంటూ కన్నెర్రజేసి, మనదేశంపై 25 శాతం అదనపు సుంకాలు వేయడంతోపాటు అనేక విధాలుగా ట్రంప్ ఆంక్షల చట్రంలో బంధిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిని చైనా ధైర్యంగా ఎదుర్కొని, ఎదురుదాడికి దిగడంతో తోకముడిచి కాళ్లబేరానికి వచ్చిన అమెరికా.. మనదేశం విషయంలో ఒత్తిళ్లను మరింతగా పెంచుతూనే ఉంది. వీటికి తలొగ్గి ఈ నెలాఖరుకు ముగిసే ఈ ఏడాది సీజన్ అంతా పత్తిపై 11 శాతం ఇంపోర్ట్ డ్యూటీని ఎత్తివేసింది. తమ పంటకు గిట్టుబాటు ధర రాక గుజరాత్‌లోనే ఏడుగురు పత్తిరైతులు ఉసురుతీసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కర్షకులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. సముద్ర ఎగుమతులు ఇప్పటికే నిలిచిపోయి.. ఎగుమతిదారులు లబోదిబోమంటున్నారు. తాజా శిఖరాగ్ర సదస్సులో నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చినా... మన ప్రధాని నోరుమెదపలేదు. గత కొన్ని నెలలుగా రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు గణనీయంగా తగ్గుతున్నాయి. ట్రంప్ హూంకరింపులకు భయపడటంతో రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు 75 శాతం నుంచి 36 శాతానికి పడిపోయాయి. అమెరికా నుంచి ఎన్నడూ లేని విధంగా 10 శాతానికి పెరిగాయి.

పుతిన్ పర్యటనలో ఇరు దేశాల మధ్య 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహారభద్రత, నౌకాయానం, ఎరువులు, మెరైన్ ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఔషధాలు, విద్య, ఇండియా నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర అంశాలతో ఒప్పందాలు చేసుకోవడం ఇరుదేశాల మధ్య వాణిజ్య లోటు తగ్గించేందుకు దోహదం చేసేదే. అణు విద్యుదుత్పత్తిపరంగా ఇండియాకు ఇప్పటికే తోడ్పాటు అందిస్తున్న రష్యా – రాబోయే రోజుల్లో మరిన్ని న్యూక్లియర్ రియాక్టర్లు, ఇతర అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణానికి హామీ ఇవ్వడం, జలాంతర్గాములుసహా ఇతర అంశాల్లో సహకారం ఇస్తానంది. అమెరికాతో పోలిస్తే రష్యాకు మనం చేసే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ఆ లోటు కొంతమేరకైనా భర్తీ చేసేలా ఒప్పందం కుదరడం శుభపరిణామం. ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నామని అమెరికాకు సంకేతాలిచ్చినట్లయింది. బ్రిక్స్ సదస్సులో ఇండియా, రష్యా, చైనా కలిసినప్పుడు డెడ్ ఎకానమీ అంటూ ట్రంప్ గంగవెర్రులెత్తారు. ఇండియా మిత్రదేశమని చెబుతూనే ఆపరేషన్ సింధూర్ లాంటి పరీక్షా సమయాల్లో ప్రత్యర్థులకు సహకరించే అమెరికా, పశ్చిమ దేశాలతో అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ఊగిసలాట ధోరణులు మాని, ఇండియా, రష్యా, చైనాలాంటి దేశాలతో కలిసి స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించడమే భారత భవిష్యత్ ప్రయోజనాలకు, దేశ ప్రజల సౌభాగ్యానికి అత్యవసరం.

మహనీయుల మాట



నేను...స్వేచ్ఛను, స్వేచ్ఛాయుతమైన అభివృద్ధిని కోరుకుంటున్నా. కేవలం నా దేశానికి మాత్రమే కాదు. ప్రపంచంలో ఉన్న ప్రజలందరి కోసం కోరుకుంటున్నా.

- లాల్ బహదూర్ శాస్త్రి, పూర్వ ప్రధాని.



వేతనాల పెంపు కోసం అంగన్‌వాడీల పోరు

సందర్భం

(ఫైల్ ఫొటో)

> **అంగన్వాడీలకు వేతనాలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు రకరకాల యాప్‌లు వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని సాధించుకునేందుకు మూడు అంగన్వాడీ సంఘాలు మరోసారి ఐక్య ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా 2023 డిసెంబర్ 12న సమ్మె ప్రారంభించిన రోజును 2025 డిసెంబర్ 12న ఒక రోజు సమ్మె చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చాయి.**

అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్పు తదితర సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 12న సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు మూడు సంఘాల సారథ్యంలో కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించాయి. 2023 డిసెంబర్ 12న ఈ మూడు అంగన్వాడీ సంఘాల నాయకత్వంలో వేతనాలు పెంపుతో సహా దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె జరిగింది. ఆ సమ్మె కాలంలో అప్పటి ప్రభుత్వం అంగన్వాడీల మీద 'ఎస్మా' లాంటి క్రూర చట్టాలను తీసుకొచ్చి ఉక్కుపాదంతో అణచాలని తీవ్ర ప్రయత్నాలు చేసింది. షోకాజ్ నోటీసులు ఇచ్చి వేల మందిని తొలగిస్తున్నామని ప్రకటనలు చేసింది. అయినా అంగన్వాడీల ఐక్యత ముందు అవన్నీ భోగిమంటల్లో కలిసిపోయాయి. తీవ్ర నిర్బంధాలను ఎదిరించి 2024 జనవరి 22 తారీఖున నిర్వహించిన 'చలో విజయవాడ' కార్యక్రమానికి వేలాదిమంది అంగన్వాడీలు హాజరై విజయవాడలో బైఠాయించారు. అప్పటి పోరాట ఫలితంగా మంత్రివర్గంతో జరిగిన చర్చల్లో సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీ యూనియన్లతో చర్చించి ఆమోదయోగ్యమైన రీతిలో వేతనాలు పెంచుతామని, మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా మినిట్స్ కాపీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు.

కె.సుబ్బరావమ్మ

ప్రతిపక్షంలో బలపర్చి ఇప్పుడు మౌనం..

సమ్మె సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, కూటమి నాయకత్వం అంగన్వాడీల సమ్మెను బలపరిచారు. ఆ డిమాండ్లు న్యాయమైనవని ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే వేతనాల పెంపు, గ్రాట్యూటీ, అమలు తదితర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మినీ వర్కర్స్ సమస్యలు, మట్టి ఖర్చులు జిఓ లాంటి కొన్ని సమస్యలు పరిష్కారం అయినా వేతనాల పెంపు గురించి పట్టించుకోవడం లేదు.

2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. ఈ కాలంలో నిత్యవసర సరుకుల ధరలు, విద్యా, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పని భారం పెరిగింది. అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు రకరకాల యాప్‌లు తీసుకొచ్చి పని భారం పెంచారు. మరోవైపు కొన్ని జిల్లాల్లో (గుంటూరు, పల్నాడు, అనంతపురం, శ్రీకాకుళం) రాజకీయ వేధింపులు వలన కొంతమంది అంగన్వాడీలను అక్రమంగా తొలగిస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజా ప్రతినిధులు మా వాళ్ళని పెట్టుకోవాలని పేరుతో అధికారుల ద్వారా అక్రమ 'మెమో'లు ఇస్తున్నారు. ఇటీవల సత్యసాయి జిల్లాలో సెంటర్లో ఉన్న హెల్పర్‌ను జుట్టు పట్టుకొని లాగి కొట్టిన ఘటనలు నేటికీ కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయకపోయినా కేంద్ర ప్రభుత్వం పెట్టిన పోషణ ట్రాకర్ యాప్, రాష్ట్ర ప్రభుత్వం బాల సంజీవని యాప్‌లన్నీ అమలు చేయాలని ఒత్తిడి పెంచారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫోన్లు పనిచేయట్లేదు, యాప్‌లు పనిచేయటం కష్టంగా ఉందని తెలియజేసినా ఫలితం లేదు. ఆగస్టు నెలలో పాత మొబైల్స్ వాడకుండా ఆన్లైన్ వర్క్ బంద్ చేసి నిరసన తెలియజేశాం. ఫలితంగా 4,687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జిఓ సాధించడంతోపాటు, కొత్త మొబైల్స్ ఇస్తామని హామీ ఇచ్చారు.

సమ్మె హామీల అమలు కోసం ఉద్యమం

అంగన్వాడీలకు వేతనాలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు రకరకాల యాప్‌లు వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని సాధించుకునేందుకు మూడు అంగన్వాడీ సంఘాలు మరోసారి ఐక్య ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా 2023 డిసెంబర్ 12న సమ్మె ప్రారంభించిన రోజును 2025 డిసెంబర్ 12న ఒక రోజు సమ్మె చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చాయి.

ఐసిడిఎస్‌ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కేంద్రంలో మోడీ ప్రభుత్వం చెబుతున్న వికసిత భారత్, విశ్వగురు, 'బేటీ బచావో బేటీ పడావో' ఇవన్నీ నినాదాలకే పరిమితమైనవి. భారతదేశంలో 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు 37 శాతం మంది ఎదుగుదల లోపంతో ఉన్నారు. 17 శాతం మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆహారం అందక 5 సంవత్సరాలలోపు పిల్లలు 8.8 లక్షల మంది మరణిస్తున్నారు. మాతృ మరణాలు, శిశుమరణాలు తగ్గించడంలో అనుబంధ పోషకాహారం అందించడంలో ప్రీ స్కూల్ విద్య అందించడంలో ప్రాధాన్యత కలిగిన ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.21,960 కోట్లు కేటాయించింది. 2017 నుండి అనుబంధ పోషకాహారానికి నిధులు పెరగలేదు. ఆహార భద్రతకు, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించేశారు. నిధులు కొరత వలన లబ్ధిదారుల లిస్టులు తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవటానికి ప్రజలను సమీకరించి పోరాడుతుంది.

గుజరాత్ హైకోర్టు : ఈ కాలంలో గుజరాత్ రాష్ట్ర హైకోర్టు అంగన్వాడీల జీతాల పెంపుదలకు సంబంధించి C/LPA/363/2025, Date: 20-08-2025. ప్రకారం అంగన్వాడీ హెల్పర్‌ను 4వ తరగతి ఉద్యోగిగా, అంగన్వాడీ వర్కర్‌ను 3వ తరగతి ఉద్యోగిగా, గుర్తించాలని తీర్పునిచ్చింది. అంతేకాదు అంగన్వాడీల జీతాలను పే రివిజన్ కమిషన్ (పి.ఆర్.సి)కి అనుసంధానం చేసి పిఆర్‌సి రికమెండేషన్స్ ప్రకారం పెంచాలని చెప్పింది. ఆ ప్రకారం చేస్తే అంగన్వాడీ వర్కర్లకు రూ.2,4800/-లు, అంగన్వాడీ హెల్పర్‌లకు రూ.20,300/-కు జీతం పెంచాల్సి ఉంటుంది. హైకోర్టు తీర్పు ఇచ్చిన రోజు నుండి ఎరియర్స్ కూడా ఇవ్వాలని చెప్పింది. గుజరాత్ మోడల్, డబుల్ ఇంజన్ పరిపాలన అంటూ మాట్లాడే కూటమి పాలకులకు గుజరాత్ హైకోర్టు తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలన్న ఆలోచన చేయక పోవడం దారుణం.

పనిభారంతో కుదేలు

పని భారాలు, యాప్‌ల ఒత్తిళ్లతో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మానసిక ఒత్తిళ్లకు గురౌతున్నారు. రకరకాల అనారోగ్యాల పాలౌతున్నారు. ఇటీవల ఏలూరు జిల్లాలో సెంటర్లోనే ఉన్న వర్కర్కు హార్ట్ స్ట్రోక్ వచ్చి సెంటర్లోనే చనిపోయింది. కర్నూలు జిల్లా కలెక్టరు గారు పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా చిన్న పొరపాట్లకి టెర్మినేషన్ ఆర్డర్ ఇస్తున్నారు. ప్రకాశం జిల్లా ఐసిడిఎస్ పీడీ గారు అసలు అంగన్వాడీ సమస్యలు వినటానికి గాని, అర్జీ తీసుకోవటానికి కూడా సిద్ధపడట్లేదు. హెల్పర్ల ప్రమోషన్లు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా చెవిటి వాళ్ళ ముందు శంఖం ఊదినట్లు ఉంది. దీనివలన రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల, అనంతపురం తదితర జిల్లాల్లో అర్హత కలిగిన హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వలేదు. రాజకీయ నాయకుల ఒత్తిడితో అనర్హులకు ప్రమోషన్లు ఇస్తున్నారు. ఈ చర్యలను ఆపాలి.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, మిగిలిన 1,810 మినీ సెంటర్లను క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, కార్మికులు నష్టదాయకమైన కార్మిక కోడ్లు రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ జిఓ మార్పు చేసి తక్షణమే అమలు చేయాలని, రకరకాల యాప్‌లు రద్దు చేసి ఒకే యాప్‌ను మాత్రమే వినియోగించాలని, నాణ్యమైన 5జి ఫోన్ ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందించాలని, అంగన్వాడీ సెంటర్ల అద్దెలు సకాలంలో చెల్లిస్తూ, ఉచితంగా వంట గ్యాస్ అందించాలన్నవి ప్రధాన డిమాండ్లు.

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి

ఎన్నికల నిధులు-బిజెపి

వ్యాఖ్య

> **సెమీ కండక్టర్ల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు కల్పించడానికి గాను పరిశ్రమల భవనాల నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగభాగం కేంద్ర ప్రభుత్వం రాయితీగా ఇవ్వడానికి నిర్ణయమైంది. ఆ విధంగా టాటా కంపెనీకి కేంద్రప్రభుత్వం 44,203 కోట్ల రూపాయల సబ్సిడీ అందిస్తుంది. ఇందుకు ప్రతిఫలంగా టాటా కంపెనీ బిజెపికి 758 కోట్ల రూపాయల రాజకీయ విరాళం అందజేసింది. ఈ సొమ్ము ఏయే మార్గాల ద్వారా బిజెపికి చేరింది అనేది మీడియా బట్టబయలు చేసింది. ఎన్నికల బాండ్ల పథకం ద్వారా బిజెపి భారీ ఎత్తున అనుచిత ఆర్థిక లబ్ధి పొందింది.**

అలవాటైన ఆట మళ్లీ మొదలైంది. ప్రభుత్వ పరంగా కల్పించే రాయితీలకు గాను బిజెపికి ఎన్నికల రాజకీయ విరాళాలు సేకరించుకునే ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ప్రధాని మోడీ నేతృత్వంలో 2024 ఫిబ్రవరి 29న సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం దేశీయ సెమీ కండక్టర్ పరిశ్రమలకు ఊతం ఇచ్చే పేరిట మూడు సెమీ కండక్టర్ యూనిట్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. ఇందులో రెండు యూనిట్ల నిర్మాణం టాటా గ్రూప్ కంపెనీకి దక్కింది. 2024 మేనెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇది. సెమీ కండక్టర్ల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు కల్పించడానికి గాను పరిశ్రమల భవనాల నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగభాగం కేంద్ర ప్రభుత్వం రాయితీగా ఇవ్వడానికి నిర్ణయమైంది. ఆ విధంగా టాటా కంపెనీకి కేంద్రప్రభుత్వం 44,203 కోట్ల రూపాయల సబ్సిడీ అందిస్తుంది. ఇందుకు ప్రతిఫలంగా టాటా కంపెనీ బిజెపికి 758 కోట్ల రూపాయల రాజకీయ విరాళం అందజేసింది. ఈ సొమ్ము ఏయే మార్గాల ద్వారా బిజెపికి చేరింది అనేది మీడియా బట్టబయలు చేసింది. ఎన్నికల బాండ్ల పథకం ద్వారా బిజెపి భారీ ఎత్తున అనుచిత ఆర్థిక లబ్ధి పొందింది అనేది వెలుగులోకి రావడంతో ఈ పథకం చట్టబద్ధత మీద కోర్టులో కేసులు పడ్డాయి. సుదీర్ఘంగా జరిగిన వాదోపవాదాల తర్వాత ఈ పథకం ఓటు హక్కుగల పౌరుల సమాచార హక్కును అతిక్రమించడమే అని భావించి సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగ విరుద్ధం అని తీర్పు చెప్పింది. ఈ క్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు ఏయే కార్పొరేట్ కంపెనీలు ఎంతెంత మొత్తంలో ఎన్నికల విరాళాలు అందించాయనే వివరాలు బహిర్గతం కావడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది.

ఎన్నికల బాండ్ల పథకానికి సంబంధించిన విరాళాల సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సి వచ్చింది. ఈ సమాచారం ఆధారంగా కేంద్రప్రభుత్వం – కార్పొరేట్ వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఇచ్చి పుచ్చుకునే లావాదేవీలు జరిగాయని స్వతంత్ర మీడియా, సామాజిక అంశాల విశ్లేషకులు వెల్లడించారు. ఏ ప్రభుత్వ నిర్ణయాల ద్వారా ఏయే కార్పొరేట్ కంపెనీలు లబ్ధిపొందాయో ఆయా కంపెనీలు ఆయా ప్రభుత్వాలు నడిపే రాజకీయ పార్టీలకు రాజకీయ విరాళాలు అందజేసినట్లు స్పష్టంగా తెలియవచ్చింది.

అందుకే రాజకీయ విరాళాలు ఇచ్చి – పుచ్చుకునే ధోరణితో సమకూరాయనే నిర్ధారణకు వచ్చారు. ఇంతకన్నా ఘోరం ఏమిటంటే ఎన్నికల విరాళాలు దండుకోవడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లను కొన్ని కార్పొరేట్ కంపెనీల మీదకు ఉసిగొల్పినట్లు వెల్లడైంది. తేలుకుట్టిన దొంగ చందంగా బిజెపి ప్రభుత్వం ఈ ఆరోపణల మీద విచారణకు ఆదేశించడానికి ముందుకు రాలేదు. ఇప్పుడు టాటాగ్రూప్ వ్యవహారం బట్టబయలు కావడంతో ఎన్నికల బాండ్ల పథకం రద్దయినా రాజకీయ పార్టీలకు కార్పొరేట్ కంపెనీలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో నిధులు సమకూరుస్తున్నాయని స్పష్టమవుతున్నది. బడా కార్పొరేట్ కంపెనీలు వీటి మొత్తంలో నిధులు సమకూర్చిన ఎన్నికల ట్రస్ట్ నుండి వివిధ రాజకీయ పార్టీలు విరాళాలు స్వీకరించాయని, ముఖ్యంగా బిజెపికి భారీఎత్తున విరాళాలు అందాయని వెలుగులోకి వచ్చింది. ఇవిగాక నగదు రూపేణా, బ్యాంకు ట్రాన్స్‌ఫర్ల రూపేణా కూడా రాజకీయ విరాళాలు అందాయి. ఈ విరాళాలను ఆయాపార్టీలు తమ పార్టీ ఆడిట్ నివేదికలో పేర్కొన్నాయి. బిజెపి 2018 – 2023 మధ్యనున్న ఆరేళ్ల కాలానికి సమర్పించిన ఆడిట్ నివేదికలను పరిశీలిస్తే ఎన్నికల బాండ్లు, ఎన్నికల ట్రస్టు, ఇతర విరాళాలు – ఈ మూడు మార్గాల ద్వారా సమకూరిన విరాళాల మొత్తం చూస్తే కళ్ళు చెదిరిపోతాయి. ఈ పార్టీ కోశాగారం అనూహ్యంగా నిధులతో నిండి పొంగిపొర్లిపోతా ఉంది.

ఈ విషయంలో బిజెపి మిగిలిన రాజకీయ పార్టీలు అందుకోలేనంత స్థాయికి ఎదిగింది. పార్లమెంట్‌లో 85 శాతం మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 12 రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్ల పథకం తాలూకా 96 శాతం నిధులు అందినట్లు తెలియవస్తుంది. ఎన్నికల ట్రస్ట్ ద్వారా ఇతర విరాళాల రూపేణా కూడా అందిన నిధుల్లో అత్యధిక మొత్తాలు ఈ 12 రాజకీయ పార్టీలకే దక్కాయని భావించవచ్చు. లెక్కలూ డొక్కలూ అన్నీ తేల్చిచూస్తే ఒక్క బిజెపినే 58 శాతం ఎన్నికల / రాజకీయ విరాళాలు దక్కించుకుని మిగిలిన అన్ని రాజకీయ పార్టీలకు దక్కిన విరాళాల మొత్తం అంతా కలిపినా అందుకోలేనంత ఎత్తున నిలబడింది.

రాజకీయ పార్టీలకు కార్పొరేట్ కంపెనీలు విరాళాలు సమర్పించే ప్రక్రియ మనుగడలో ఉన్నంత కాలం ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి వాయనం వ్యవహారం నడుస్తూనే ఉంటుంది. ఈ మార్గాన బిజెపి పోగేసుకున్న నిధులతో సంతరించుకున్న అర్థబలాన్ని చూస్తే రాజ్యాంగంలోను, ప్రజాప్రాతినిధ్య చట్టంలోను పేర్కొన్న సమాన అవకాశాల ప్రాతిపదికన ఎన్నికలల్లో పాల్గొనే అవకాశం అన్ని రాజకీయ పార్టీలకు కల్పించాలనే సూత్రం గాలికి ఎగిరిపోయే పేల పిండిలా తేలిపోతుంది. ఇలా పోగేసుకున్న నిధులతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఎలా చెరబట్టిందో మన కళ్ళముందే కనబడుతుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధుల కొనుగోళ్ళు ద్వారా ప్రజా తీర్పును పరిహాసం చేసే రీతిలో ఓడిన చోట్ల కూడా ప్రభుత్వాలు నెలకొల్పుతున్నది. మీడియాలో కార్పొరేట్ గుత్తాధిపత్యం నెలకొని ఉండడంలో ఇటువంటి కీలకమైన అంశాలను ప్రజల దృష్టికి రాకుండా మరుగున పరుస్తున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో ఎన్నికల ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. కాబట్టి తక్షణమే ఎన్నికల సంస్కరణలు చేపట్టాలి. ప్రత్యేకించి రాజకీయ పార్టీలకు అందే విరాళాల మీద మేలైన, పారదర్శక విధానం రూపొందించాలి

పీపుల్స్ డెమోక్రసీ
2025 డిసెంబర్ 7 సంచిక నుండి

కవిత్వం

లేబరు కోడి.. రక్తపు బరుల్లో!

ర్యాంకులు తరుముతున్న
తరగతి గదిలో కసిగా
తరగబడుతున్న పెన్సిళ్లే
బహుళ దాస్య మైదానాల్లో
విరగ పిండుతున్న మెదళ్లతో
తిరగబడుతున్న బానిసలు....
ఆకలి హక్కుల్ని ప్రపంచానికి
ఆకూ వక్కలుగా ఎవరూ
పంచక్కర్లేదు...
కష్టించే మడి గట్ల కంటే
గుడి మెట్లు వంశపారంపర్యాలు....
అడుక్కొనే వరాల కోసమే
నిచ్చెన మెట్లు నిర్మించిన వాళ్లు కూడా
నీలి చుక్కల ముష్టి వాళ్లే...సుమా...!
ప్రత్యక్షంగా ప్రతి పక్ష వక్షాన్ని
కుడుస్తున్న వాళ్లు సరే...
ఇప్పుడు పాలక వ్యూహాలు కూడా
ద్రోహుల పొదుగుల్లోనే
శిరస్సులు దాచుకొని
నిస్సిగ్గు పాలు తాగుతున్నాయి.......
కోడి కూయక మునుపే
వాడి లేబర్ కోడ్ కూస్తుందిక
పక్క మీద ఉండగానే
డొక్కల్లో పొడిచిన వేగు చుక్కగా......
దొరల దాస్య పంజరపు
చువ్వలమధ్య నవ్వుతున్న చిలక
చిల్లర రూపాయలకు జోస్యం చెప్పదు
డాలర్ల పాలేర్లకు మినహా ....!
పద్దె మొక్కటి రాయగల రాచ కలాలు
పందెంలో ఒలికించలేవు చెమటలు....
పద్దెనిమిది గంటల హనుమంతులే
కాలుతున్న కడుపు మంటల మధ్య
ఏలుతున్న గద్దెల మీద
వాలుతున్న గద్ద గోళ్లకు
గోరింటాకు రంగులు
పూస్తుంటారు....
ధన దాహాలను అతిక్రమించలేని
పని వ్యూహాలు చితికిపోతున్నాయి
చిటికెన వేళ్లాడించే చిరు
మీటలకింద...
ఒకే మోటు మనిషి నాలుగు
విధులకోసం
ఒకే రిమోటు నాలుగు పనులకి
వాడినట్టు
పొద్దు కుంకించే మోసం ముద్దు పేరు
మూన్ లైటింగ్.....!
నెల జీతం వారానికే వార్చబడుతుంది
తీర్చలేని ఖర్చుల నిమిత్తం లెక్కల్లో..
పని దినాలకు...!
పన్ను నిమిషాలకు...!
యాచన తప్ప వేతనాల యాతనలేని
సనాతన మంత్రాల చుట్టూ
సాష్టు వేరు కుండీ చెట్లు...!
శీతల గదుల్లో బంధించిన
స్వేచ్ఛ లేని స్వేదం
దుప్పటి కప్పలేని నిప్పు మాత్రమే
కాదు
నివారణా మంత్రాలకు లొంగని
ముప్పు కూడా...!!
సంపద గుట్టల్ని సమ ద్ధి సూచికలుగా
చూపుతున్న వెట్టి గడియారాలు
మట్టిలో కల్సి పోతున్న
పూచిక పుల్లలకు పూయాల్సిన పూలకు
పూచీ కత్తులు ఇయ్య లేవు
వెలిగించే సానుభూతి కొవ్వొత్తులకు
తప్ప....!!

(హూళక్కి హక్కుల లేబర్ కోడ్స్ పై)
-డా. సుదేరా, విశాఖపట్నం

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

వివిఎస్‌వికె శాస్త్రికి కన్నీటి వీడ్కోలు

- ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గిరిజన తెగల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలందించిన డాక్టర్ వివిఎస్‌వికె శాస్త్రి అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి. హైదరాబాద్ మెహదీపట్నంలోని శ్మశాన వాటికలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంతకు ముందు వివిఎస్‌వికె శాస్త్రి భౌతికకాయానికి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'పూర్వోదయ'తో మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధి

- రూ.40 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టులు
- ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ
- సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ప్రకాశం సహా రాయలసీమలోని 82 క్లస్టర్లను ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో పూర్వోదయ, సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పూర్వోదయ పథకంతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి చర్యలు తీసుకోవాలన్నారు ఈ పథకం కింద వచ్చే నిధులతో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యాన పంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లను వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధం చేయాలని సూచించారు. పోలవరం - నల్లమల సాగర్ అనుసంధానంపైనా చర్చించారు. ఈ ప్రాజెక్టుతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్తగా 7 లక్షల ఎకరాల్లో ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మరో 6 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 60 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పారిశ్రామిక అవసరాల కోసం 20 టిఎంసిల నీటిని కేటాయించే వీలుందన్నారు. ఇందుకు సంబంధించి సత్వరమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నుండి 200 టిఎంసిల గోదావరి జలాలను బొల్లాపల్లి, నల్లమలసాగర్‌కు, మరో 50 టిఎంసిలు నాగార్జున సాగర్ నుంచి 50 టిఎంసిలను కృష్ణా వరద జలాలను బొల్లాపల్లికి తరలించే యోచన చేయాలని అధికారులను సూచించారు. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని చెప్పిన ఆయన రూ.5 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటలకు అనుకూలమని, ఎస్సీల్లో సహజ, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. రూ.169 కోట్లతో వంశధార-నాగావళి, చంపావతి నదుల అనుసంధానం చేపట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. హిర మండలం రిజర్వాయర్, నారాయణపురం ఆనకట్టను అనుసంధానించడం ద్వారా 5 వేల ఎకరాల్లో కొత్త ఆయకట్టుకు నీరందించేందుకు వీలుంటుందన్నారు. సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేస్తాం

- రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో అమలు చేస్తున్న రిజిస్ట్రేషన్ విధానాలను అధ్యయనం చేసిన అనంతరం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాస్‌పోర్టు సేవా కేంద్రాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటుపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఇనాం భూముల పరిష్కారానికి రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల సమన్వయంతో పనిచేసే 45 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఫ్రీహోల్డ్ భూముల రాష్ట్రంలో 36లక్షల ఎకరాలు ఉండాల్సి ఉండగా రికార్డులోకి వస్తుంది కేవలం 11లక్షల ఎకరాలు మాత్రమేనన్నారు. కులధ్రువీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. 2.77కోట్ల కులధ్రువీకరణ పత్రాలను ఇప్పటి వరకు జారీ చేశామన్నారు. పిజిఆర్‌ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86శాతంపరిష్కరించామని, మిగిలిన 14శాతం దరఖాస్తులను త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

- మరో ముగ్గురికి గాయాలు
- మృతుల్లో ఇద్దరు తిరుచానూరు పోటు కార్మికులు

ప్రజాశక్తి - విజయపురం (నగరి, చిత్తూరు జిల్లా)

రోడ్డు ప్రమాద ఘటనను పరిశీలిస్తున్న ఎస్‌పి

జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన చిత్తూరు జిల్లా నగరి మండలం విశాఖపురం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుచానూరు ఎస్‌విటి కాలనీలో నివాసముంటున్న సంతానం (39), శంకర్ సుబ్రమణి (50) పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. వీరు ఇద్దరూ కారులో తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆలయానికి కారులో బయలుదేరారు. చెన్నయ్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని సందర్శించడానికి కారులో బయలుదేరారు. ఈ రెండు కార్లు విశాఖ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదంలో సంతానం, శంకర్ సుబ్రమణి, అరుణ్‌కుమార్ అక్కడిక్కడే మృతి చెందారు. చెన్నయ్‌కు చెందిన మరో ముగ్గురు తీవ్రగాయాలయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి, క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యచికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఎస్‌పి తుషార్‌డూడీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

కీలక పథకాలపై నాలుగో వంతు కూడా ఖర్చు పెట్టని మోడీ ప్రభుత్వం

- కేటాయింపు 5వేల కోట్లు..ఖర్చు 8వందల కోట్లే
- కేంద్ర పథకాల్లో ఖర్చు చేసింది 27.90 శాతమే
- నాలుగు నెలల్లో ముగియనున్న ఆర్థిక సంవత్సరం

న్యూఢిల్లీ : స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై)లతో సహా కీలకమైన మంత్రిత్వ శాఖల పథకాలు ఇప్పటివరకు తమ బడ్జెట్‌లో నాలుగోవంతు కన్నా తక్కువ మొత్తాలే ఖర్చు పెట్టాయి. స్వచ్ఛ భారత్ మిషన్‌కు సంబంధించినంతవరకు చూస్తే రూ.5వేల కోట్ల కేటాయించగా ఇప్పటివరకు కేవలం రూ.829కోట్లు అంటే 16.58శాతం ఖర్చు చేశారు. ఇక ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం నాలుగు మాసాలే వుండగా, గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ (ఎంహెచ్‌యుఎ) కేవలం 27.90శాతం ఖర్చు చేసింది. పట్టణ ప్రాంతాల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంఎవై (అర్బన్), స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్‌లు కూడా ఇందులో భాగమే. కేంద్ర రంగ పథకాలైన వీటికి 2025-26 బడ్జెట్‌లో రూ.92,743 కోట్లు కేటాయించారు. కానీ రూ.25,878కోట్లు మాత్రమే అంటే 27.90శాతమే ఖర్చు చేశారు. డిసెంబరు 2న ఎంహెచ్‌యుఎ ఖర్చులపై ఆర్థిక మంత్రిత్వ శాఖ జరిపిన సమీక్షా సమావేశంలో ఈ విషయం వెల్లడైంది.. ఇక వీటి వ్యాపారులకు చిన్న మొత్తంలో రుణాలు ఇవ్వడానికి ఉద్దేశించిన పిఎం-ఎస్‌విఎనిధితో సహా పలు పథకాలు బడ్జెట్‌లో 50శాతం కూడా పూర్తిగా ఖర్చు చేయలేదని తెలుస్తోంది. అలాగే నేషనల్ అర్బన్ డిజిటల్ మిషన్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, స్కీమ్ ఫర్ ఇండస్ట్రియల్ హౌసింగ్ ఈ మూడు పథకాలను బడ్జెట్‌లో చేర్చారు కానీ వాటి అమలే లేదు. డిసెంబర్2 నాటి అప్పులు ఖర్చు నమోదు కాలేదు. ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో వ్యయం అనేది 33శాతం మించరాదు. సమయం మించిపోతున్న నేపధ్యంలో ఆర్థిక శాఖ ఇటువంటి వాటిపై మరొక పరిశీలన జరుపుతుంది.

తేమ శాతం పేరుతో మోసం

- ధాన్యం కొనుగోళ్లపై వైసిపి నేత కైలే అనిల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తేమ శాతం ఎక్కువగా ఉందనే పేరుతో ధాన్యం కొనుగోళ్లలో మోసం చేస్తున్నారని వైసిపి నేత కైలే అనిల్‌కుమార్ తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ధాన్యం సంచులు కూడా ఇవ్వలేని విధంగా కూటమి పాలన నడుస్తోందని విమర్శించారు. ఒక్క రైతుకూ కనీస మద్దతు ధర రూ.1,777 అందడం లేదని, రూ.1,300 కొని బిల్లు మాత్రం రూ.1777కు ఇస్తున్నారని ఆరోపించారు. అయినా పౌరసరఫరాలశాఖకు పట్టడం లేదని పేర్కొన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించే వరకూ పోరాటం : రవిచంద్ర

విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించే వరకూ పోరాటం ఆగదని వైసిపి విద్యార్థి విభాగం వర్కింగు ప్రెసిడెంట్ రవిచంద్ర తెలిపారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదని అన్నారు. శాంతియుత నిరసనలపైనా పోలీసులు కేసు పెడుతున్నారని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. విద్యార్థి విభాగం నాయకుడు పానుగంటి చైతన్య అరెస్టు అక్రమమని పేర్కొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

వాహనం అమ్మకం నోటీసు

ఈ క్రింద పేర్కొన్న వాహనం(లు) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) ద్వారా ఫైనాన్స్ చేయబడి, నిర్ణీత గడువులో చెల్లింపు చేయని ఋణగ్రహీత/హామీదారు నుండి స్వాధీనం చేసుకోబడిన వాహనం అమ్మకానికి అందుబాటులో ఉంది. వాహనంను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు భౌతిక తనిఖీ మరియు వాహనం వివరాల కోసం క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారిని సంప్రదించవచ్చు.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్ లెటర్‌తో పాటు **రూ. 1,13,700/- (అక్షరాలా ఒక్క లక్ష పదమూడు వేల ఏడు వందల రూపాయిలు మాత్రమే)** వాపసు చేయదగిన / సర్దుబాటు చేయదగిన బ్యాంకర్స్ చెక్ లేదా పే ఆర్డర్‌ను ఉపయోగించి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ**కు అనుకూలంగా, చెల్లింపబడే విధంగా వడ్డీ లేని ధరావత్తు సొమ్మును డిపాజిట్‌గా సమర్పించాలి.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్‌ను "**వాహనం నెం. AP 39 NN 2000** కొనుగోలు కోసం కోటేషన్" అని ఉన్న సీలు చేసిన కవరులో సమర్పించాలి మరియు **ది. 29.12.2025న మధ్యాహ్నం 02:00** గంటలలోపు క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారికి చేరాలి. సీల్డ్ కోటేషన్లు **ది.30.12.2025న సాయంత్రం 04:00** గంటలకు తెరవబడతాయి మరియు తమ ఆఫర్‌లను సమర్పించిన కొనుగోలుదారులు ఆ సమయంలో హాజరు కాగలరు.

విజయవంతమైన బిడ్డర్లు కోట్ చేసిన ధరను కోటేషన్ తెరిచిన తేది నుండి 10 (పది) పని దినములలోపు లేదా బ్యాంక్ పొడిగించిన ఏదైనా సమయం లోపు పూర్తిగా జమ చేయాలి, అలా చేయడంలో విఫలమైనచో ధరావత్తు సొమ్ము జప్తు చేయబడుతుంది మరియు వాహనం(లు) తక్షణమే విక్రయించబడుతుంది.

వాహనం(లు) "ఉన్నది ఉన్నట్లుగా" విక్రయించబడుతుంది మరియు బ్యాంక్ వారు నిర్ణయించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడదు. క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారు ఎటువంటి కారణం చెప్పకుండా అన్ని లేదా ఏవైనా ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి అధికారం కలిగియున్నారు.

వాహనం వివరాలు (తయారీ & మోడల్ & సంవత్సరం)	రిజిస్ట్రేషన్ నెం.	రిజర్వు ధర
TATA HARRIER XZA+ 2.0L KRYOTEC BS VI, 2022	AP 39 NN 2000	రూ. 11,37,000/- + వర్తించే జిఎస్‌టి.

చట్టబద్ధమైన బకాయిలు, నిర్వహణ ఛార్జీలు మరియు ఏవైనా ఇతర బకాయిలు/ఛార్జీలు ఉంటే వాటిని కాబోయే కొనుగోలుదారు తన సొంత వనరుల నుండి భరించాలి.

తేది: 08-12-2025 — బ్రాంచి హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HINDUJA HOUSING FINANCE LIMITED)
కార్పొరేట్ కార్యాలయం : "167-169" వద్ద, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600 015.

అనుబంధం-IV — **స్వాధీనం నోటీసు** — (స్థిర ఆస్తి కోసం)

కింద సంతకం చేసిన వ్యక్తి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు రూల్ 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీత(లు) / గ్యారెంటర్(లు) మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా **HHFL** ఛార్జీకి లోబడి ఉంటాయి.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడి పేరు/లాన్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేదీ
1. **శ్రీ వెంకయ్య కాసా,** ఆర్/ఓ డో.నెం. 33-330, పురుషోత పట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఎ.పి-522616.... రుణగ్రహీత 2. **శ్రీ వెంకటరత్నం కాసా,** ఆర్/ఓ డో.నెం. 33-330, పురుషోత్త పట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఎ.పి-522616....సహ-రుణగ్రహీత **రుణ ఖాతా సంఖ్యలు : AP/VWD/VJDA/A000000367**	19-08-2025 రూ. 6,27,444/- (ఆరు లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)	08-12-2025
ఆస్తి వివరణ: భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్.సి.సి భవనం అంతా గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ ప్రాంతం, చిలకలూరిపేట మునిసిపల్ ప్రాంతం, పురుషోత్తపట్నం గ్రామం, మున్సిపల్ బ్లాక్ నంబర్ 35లో ఉన్న, డోర్ నంబర్ 35-330, అసిస్టెంట్ నంబర్ 1020001399లో 67.5 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ భవనం, అన్ని హక్కులతో పాటు, ఈ క్రింది సరిహద్దులను కలిగి ఉంది:- **తూర్పు:** మున్సిపల్ బజార్ 13.6 అడుగులు **దక్షిణం:** షేక్ బషూరూన్‌కు చెందిన ఇల్లు -45 అడుగులు **పశ్చిమం:** షేక్ సయీద్ మరియు ఇతరులకు చెందిన స్థలం 13.6 అడుగులు **ఉత్తరం:** కాసా రమణకు చెందిన ఇల్లు 45 అడుగులు.		
1. **శ్రీ పఠాన్ మస్తాన్ వలి,** ఆర్/ఓ.4-6/1, పెద్దకూరపాడు, రూరల్, ఆంధ్రప్రదేశ్-522402.... రుణగ్రహీత 2. **శ్రీమతి పఠాన్ సుమియా,** ఆర్/ఓ.4-6/1, పెద్దకూరపాడు, రూరల్, ఆంధ్రప్రదేశ్-522402....సహ-రుణగ్రహీత. **లోన్ ఖాతా నంబర్లు : AP/GNT/GNTR/A000000816**	19-08-2025 రూ. 6,13,773/- (ఆరు లక్షల పదమూడు వేల ఏడు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే)	09-12-2025
ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పెదకూరపాడు ఉపజిల్లా, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామ పంచాయితీ పరిధి, పెదకూరపాడు గ్రామం, డో.నెం. 450-2, 102 చ.గ.ల విస్తీర్ణం. 7-23, అసెస్మెంట్ నం. 1223, 400 చదరపు అడుగుల పునాది ప్రాంతం మరియు ఆర్.సి.సి. 400 చదరపు అడుగుల ఆర్.సి.సి దాబా నిర్మించబడింది **తూర్పు:** షేక్ నన్నే షేబ్ ఇల్లు, **దక్షిణం:** పఠాన్ అలీ సైదా స్థలం, **పశ్చిమం:** పఠాన్ ఖాసిం సైదా ఇల్లు, **ఉత్తరం:** పంచాయితీ రోడ్డు.		
1. **శ్రీ ప్రేమ్ కుమార్ వేజెండ్ల,** ఆర్/ఓ. డో.నెం. 5-1-27, ఈతానగర్, జయప్రకాష్ నగర్ వార్డ్ నం 24, ఇతానగర్, వి.ఎస్.ఆర్ మరియు ఎన్.వి.ఆర్ కళాశాల దగ్గర, తెనాలి, తెనాలి మండలం, గుంటూరు జిల్లా. ఎ.పి-522201....**రుణగ్రహీత** 2. **శ్రీమతి రాజ కుమారి వేజెండ్ల,** ఆర్/ఓ. డో.నెం. 5-1-27, ఇతానగర్, జయప్రకాష్ నగర్ వార్డ్ నం 24, ఇతానగర్, వి.ఎస్.ఆర్ మరియు ఎన్.వి.ఆర్ కళాశాల దగ్గర, తెనాలి, తెనాలి మండలం, గుంటూరు జిల్లా. ఎ.పి-522201... **సహ-రుణగ్రహీత** 3. **శ్రీ పరమ జ్యోతి వేజెండ్ల,** ఆర్/ఓ. డో.నెం. 5-1-27, ఇతానగర్, జయప్రకాష్ నగర్ వార్డ్ నం 24, ఇతానగర్, వి.ఎస్.ఆర్ మరియు ఎన్.వి.ఆర్ కళాశాల దగ్గర, తెనాలి, తెనాలి మండలం, గుంటూరు జిల్లా. ఎ.పి-522201....**సహ-రుణగ్రహీత** **రుణ ఖాతా సంఖ్య : AP/GNT/GNTR/A000000181**	11-08-2025 రూ. 16,45,319/- (పదహారు లక్షల నలభై ఐదు వేల మూడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)	08-12-2025
ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి ఉప జిల్లా, తెనాలి మునిసిపల్, వార్డ్ నెం. 11, బ్లాక్ నెం. 1, టి.ఎస్ నెం. 14/1, డోర్.నెం. 5-1-27, అసిస్టెంట్ నెం. 1028031345, ఆర్‌సిసి దాబా ఇల్లు ఉన్న 242 చదరపు గజాల స్థలం దీని **సరిహద్దు:- తూర్పు:** వేజెండ్ల పాపయ్యకు చెందిన ఆస్తి, మట్లూరు దమయంతమ్మ 30'8', **దక్షిణం:** భూమి శిఖా సంపెంగరావుకు చెందినది 71' **పశ్చిమం:** వేజండల ఎలిజబెత్ 30'8' ఆస్తికి ఆనుకుని ఉన్న 15 అడుగుల మార్గం, **ఉత్తరం:** భూమి వేజండ్ల శ్రీనివాసరావుకు చెందినది 71' పైన పేర్కొన్న సరిహద్దులలో 242 చదరపు గజాల విస్తీర్ణం లేదా ఆర్‌సిసి దాబా ఇల్లు ఉన్న 202.03 చదరపు మీటర్ల విస్తీర్ణం.		
1. **శ్రీ పులగర వేలంగి రాజు,** ఆర్/ఓ. డో.నెం. 1-112, పిచ్చికల పాలెం, ఎమ్‌పియుపి స్కూల్ దగ్గర, శావల్యపురం మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి-522649.... రుణగ్రహీత 2. **శ్రీ పులగర సువార్త,** ఆర్/ఓ. డో.నెం. 1-112, పిచ్చికల పాలెం, ఎమ్‌పియుపి స్కూల్ దగ్గర, శావల్యపురం మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి-522649.... 1వ సహ-రుణగ్రహీత 3. **శ్రీ పులగర దవీదు,** ఆర్/ఓ. డో.నెం. 1-112, పిచ్చికల పాలెం, ఎమ్‌పియుపి స్కూల్ దగ్గర, శావల్యపురం మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి-522649.... 2వ సహ-రుణగ్రహీత **లోన్ ఖాతా నంబర్లు. AP/GNT/GNTR/A000000098**	11-08-2025 రూ.5,52,230/- (ఐదు లక్షల యాభై రెండు వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే)	08-12-2025
ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్ఇజిఎన్., జిల్లా., వినుకొండ ఉప జిల్లా, శావల్యాపురం మండలం, పిచ్చికపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, పిచ్చికపాలెం గ్రామం, డో.నెం. 240/2, డోర్ నెం. 1-112, అసిస్టెంట్ నెం. 186, 164.45 చదరపు గజాల స్థలం, సెమీ-ఫినిష్డ్ ఆర్‌సిసి దాబా ఇల్లు సరిహద్దు:- ఆర్‌సిసి 450 చదరపు అడుగులు. **తూర్పు:** ఉన్నత పాఠశాల **దక్షిణం:** స్థలం పులగర రమేష్‌కు చెందినది **పశ్చిమం:** పంచాయితీ రోడ్డు **ఉత్తరం:** ఇల్లు సైదుల వీరంజిప్‌కు చెందినది పైన పేర్కొన్న సరిహద్దులలో 164.45 చదరపు గజాల స్థలం సెమీ-ఫినిష్డ్ ఆర్‌సిసి దాబా ఇల్లుతో ఉంటుంది.		
1. **శ్రీమతి రమణ గర్నెపూడి,** ఆర్/ఓ డో.నెం.1-535/1, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, ఎ.పి-522616....రుణగ్రహీత. 2. **శ్రీ రమేష్ చిట్లూరి,** ఆర్/ఓ డో.నెం.1-535/1, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, ఎ.పి-522616....సహ-రుణగ్రహీత. **లోన్ ఖాతా నంబర్లు. AP/VWD/VJDA/A000000986**	19-08-2025 రూ.6,64,919/- (ఆరు లక్షల అరవై నాలుగువేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)	08-12-2025
ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఎస్.ఆర్.ఓ, లిమిట్స్, చిలకలూరిపేట మున్సిపల్ లిమిట్స్, బ్లాక్ నెం.01, పురుషోత్తమపట్నం గ్రామం, డో.నెం.186/1, చిలకలూరిపేట మున్సిపల్ అసెస్మెంట్ నెం.1020019274, చిలకలూరిపేట మున్సిపల్ డోర్.నెం.1-535/1,, 66.05 చ,గ విస్తీర్ణం, 594 చ.అ ఆర్.సి.సి స్లాబ్ మరియు 450 చ.అ ఎ.సి.సి షీట్ల భవనంతో పాటు స్థలం, సరిహద్దులు మరియు కొలతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. **ఉత్తరం :** రామవతు సాలిబాయి సైట్ 41 అ. **దక్షిణం :** బాలే శ్రీనివాసరావు ఇల్లు 41 అ. **తూర్పు :** మున్సిపల్ బజార్ 14.06 అ. **పశ్చిమం :** ఇనగంటి పిచ్చమ్మ ఇంటి స్థలం 14.06 అ.		

స్థలం : విజయవాడ — -/అధీకృత అధికారి
తేదీ : 09-12-2025 — హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179
యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్‌ఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము:

క్ర.సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/లోన్ ఖాతా నంబరు/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	కొడాలి సమాధానం, కొడాలి కళ్యాణ్ కుమార్/ MHL00310039425/ విజయవాడ	కృష్ణా జిల్లా, మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రీ, మచిలీపట్నం మండలం, ఎస్.ఎన్. గొల్లపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతము, ఎస్.ఎన్. గొల్లపాలెం గ్రామం, ఆర్.ఎస్.నం 149, డోర్ నం 4/7, మూల్యాంకనం నం 581, ఆంధ్రప్రదేశ్ - 521001. 121 చదరపు గజాల విస్తీర్ణం తూర్పు-చీలి నాగ రాజు ఇల్లు;, పడమర-కొమ్ముకూరి చంద్ర శేఖర్ ఇల్లు, దక్షిణం-పంచాయతీ రోడ్డు; ఉత్తరం-కొడాలి సురేంద్ర కుమార్ ఇల్లు.	13-09-2025 Rs.570690/-	06-12-2025
2	పల్లెకొండ పద్మా రావు, దోనెపాటి చిన్నారి,,, పల్లెకొండ బాబురావు/ NHL00310028881/ విజయవాడ	బాపట్ల జిల్లా, బాపట్ల సబ్ రిజిస్ట్రీ కర్లపాలెం మండలం, పేరలి గ్రామ పంచాయతీ ప్రాంతము, పేరలి గ్రామం, డో.నం. 704/2, డోర్ నం.3-23, మూల్యాంకనం నం 33, ఆంధ్రప్రదేశ్-522111 విస్తీర్ణ 157.3 చ.గజాలు. తూర్పు-4 అ.గు.లు వెడల్పు ఉమ్మడి మార్గము, పడమర-గెరా దానియేలు ఆస్తి దక్షిణం-పంచాయతీ రోడ్డు, ఉత్తరం-పల్లెకొండ సాంబయ్య ఇల్లు	13-09-2025 Rs.501043/-	06-12-2025
3	లాం జోషి సునీత, లాం నాగరాజు,,,/ MHL00310023204/ విజయవాడ	ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ, వీర్లపాడు మండలం, జమ్మవరం గ్రామ పంచాయతీ ప్రాంతము, జమ్మవరం గ్రామం, ఆర్.ఎస్.నం.14-1సి, డోర్ నం 1-130, మూల్యాంకనం నం 238, ఆంధ్రప్రదేశ్-521185 విస్తీర్ణత 242 చ.గజాలు. తూర్పు-రామల రాములు ఇల్లు, పడమర - పంచాయతీ సిమెంట్ రోడ్డు, దక్షిణం-కొనకాల మైఖెల్ ఇల్లు, ఉత్తరం-వెలిసేల శేషగిరి రావు ఇల్లు	13-09-2025 Rs.519456/-	06-12-2025
4	కందుకూరి నాగమణి, కందుకూరి శ్రీనివాస రావు, కందుకూరి మల్లేశ్వర రావు/ MHL00310024581/ విజయవాడ	ఆంధ్రప్రదేశ్, పిన్: 521170, ఎన్టీఆర్ జిల్లా నందిగామ సబ్ రాజిస్ట్రీ నందిగామ మండలం దాములూరు గ్రామం పంచాయతీ ప్రాంతము దాములూరు గ్రామం డోర్ నం. 3-37, మూల్యాంకనం నం.337, ఆర్.ఎస్.నం.101, విస్తీర్ణత 217.8 చ.గజాల రెసిడెన్షియల్ సైట్ ఆర్‌సిసి డాబా కలిగి వుంది. తూర్పు-సి.సి.రోడ్డు, పడమర-సి.సి.రోడ్డు, దక్షిణం-నందిగామ ప్రభు దాస్, ఉత్తరం-సి.సి.రోడ్డు,	13-09-2025 Rs.623939/-	06-12-2025

తేది : 10.12.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి-మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

ఐసిఐసిఐ బ్యాంక్ నుండి పొందిన రుణ సౌకర్యం(లు) కు సంబంధించిన అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో కింది రుణగ్రహీతలు డిఫాల్ట్ అయ్యారు/ తప్పించుకున్నారు. ఈ రుణం(లు) నిరర్థక ఆస్తి(లు) (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడ్డాయి. వారి చివరి చిరునామాలలో సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది. అయితే, అది అందలేదు మరియు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడుతోంది.

చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.21.11.2025 నాటికి రూ.5,02,928/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 20.07.2025 — **స్వాధీనత నోటీసు తేది : 06.12.2025**
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A (భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.138 సెంట్లు. **హద్దులు : ఉత్తరం :** 17 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** బ్లాక్ నెం.A2, **దక్షిణం :** బ్లాక్ నెం.C5, **పడమర :** 9 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు 2వ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C10లోని ఫ్లాట్ నెం.SF-7 తో ఉన్న ఒక ఫ్లాట్ **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1687/2022, తేది.06.12.2022 ప్రకారం ఈ ఆస్తి శ్రీమతి యంగలదాసు సునీత, భర్త : చిన్న వెంకట రావు గారికి చెందినది.** **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.SF-8, **తూర్పు :** ఫ్లాట్ నెం.SF-2, **దక్షిణం :** ఫ్లాట్ నెం.SF-6, **పడమర :** ఓపెన్ టు స్కై.

19. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీమతి కంతేటి స్వాతి, భర్త : కె. ఆనంద్ బాబు, బ్లాక్ నెం.C10, ఫ్లాట్ నెం.FF-5, 1వ అంతస్తు, YSR జగనన్న నగర్, ఐనవోలు గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522503. HTL అకౌంట్ నెం.40805323349.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.21.11.2025 నాటికి రూ.4,74,817/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 19.07.2025 — **స్వాధీనత నోటీసు తేది : 06.12.2025**
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, అనంతవరం సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, ఐనవోలు ఏరియా, సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A (భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 5.138 సెంట్లు. **హద్దులు : ఉత్తరం :** 17 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** బ్లాక్ నెం.A-2, **దక్షిణం :** బ్లాక్ నెం.C-5, **పడమర :** 9 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, ఐనవోలు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.131/3(భాగం) 131/5(భాగం) 131/6A(భాగం) 132/1(భాగం) 132/3A(భాగం) 132/4A(భాగం) నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు 1వ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C10లోని ఫ్లాట్ నెం.FF-5 తో ఉన్న ఒక ఫ్లాట్ **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.731/2022, తేది.03.09.2022 ప్రకారం ఈ ఆస్తి శ్రీమతి కంతేటి స్వాతి, భర్త కె. ఆనంద్ బాబు గారికి చెందినది.** **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.FF-6, **తూర్పు :** ఫ్లాట్ నెం.FF-4, **దక్షిణం :** బ్లాక్ నెం.C5, **పడమర :** 9 మీ॥ల వెడల్పు రోడ్డు.

20. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీ కొత్త కిరణ్ కుమార్, తండ్రి : కె. రామారావు, బ్లాక్ నెం.C1, ఫ్లాట్ నెం.FF-5, 1వ అంతస్తు, నవులూరు గ్రామం, వైఎస్ఆర్ జగనన్న నగర్, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522503. HTL అకౌంట్ నెం.41116758174.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.21.11.2025 నాటికి రూ.4,92,183/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై రెండు వేల నూట ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 20.07.2025 — **స్వాధీనత నోటీసు తేది : 06.12.2025**
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెంలు.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లులోని భూమి. **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.GF-6, **తూర్పు :** ఫ్లాట్ నెం.GF-4, **దక్షిణం :** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ఓపెన్ స్పేస్.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెంలు.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు 1వ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C1లోని ఫ్లాట్ నెం.FF-5 తో ఉన్న ఒక ఫ్లాట్ **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.18303/2022, తేది.26.12.2022 ప్రకారం ఈ ఆస్తి శ్రీ కొత్త కిరణ్ కుమార్, తండ్రి : కె. రామారావు గారికి చెందినది.** **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.FF-6, **తూర్పు :** ఫ్లాట్ నెం.FF-4, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై.

21. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీమతి జంజనం కనక దుర్గ, భర్త : జె. కోటేశ్వరరావు, బ్లాక్ నెం.C1, ఫ్లాట్ నెం.GF-6, గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, నిడమర్రు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522503. HTL అకౌంట్ నెం.41761052913.
చెల్లించవలిసిన మొత్తం బకాయి : తేది.03.12.2025 నాటికి రూ.4,64,946/- (అక్షరాల నాలుగు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 20.07.2025 — **స్వాధీనత నోటీసు తేది : 06.12.2025**
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నిడమర్రు ఏరియా, సర్వే నెం.217 & 218 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 3.95 సెంట్లులోని భూమి. **హద్దులు : ఉత్తరం :** 9.00 మీ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** బ్లాక్ నెం.C-2, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **తూర్పు :** 17.00 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.217 & 218 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C1 లోని ఫ్లాట్ నెం.GF-6 తో ఉన్న ఒక ఫ్లాట్ **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4613/2023, తేది.26.04.2023 ప్రకారం ఈ ఆస్తి శ్రీమతి జంజనం కనక దుర్గ, భర్త : జె. కోటేశ్వరరావు గారికి చెందినది.** **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.GF-7, **పడమర :** ఫ్లాట్ నెం.GF-3, **దక్షిణం :** ఫ్లాట్ నెం.GF-5, **తూర్పు :** 17.00 మీ॥ల వెడల్పు రోడ్డు.

తేది: 06.12.2025, ప్రదేశం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

140కోట్ల మంది పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిందేనా!

- ఇసి వైఖరిపై పిటిషనర్ల వాదనలు
- ఎస్ఐఆర్‌ను కొనసాగించాల్సిందే
- అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలి : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఎన్నికల కమిషన్ సాగిస్తున్న ప్రక్రియను సవాలు చేస్తూ పలువురు పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ ప్రక్రియ మొత్తంగా అన్యాయంగా వుందని, 140కోట్ల మంది పౌరులపై తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే భారం పడుతోందని పిటిషనర్లు వాదించారు. ఇటువంటి పరిస్థితి ఓటు హక్కు లేకుండా పోవడానికి, ప్రస్తుత ఓటర్లయిన చాలామందికి తమ దేశం అంటూ లేకుండా పోవడానికి దారి తీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే పత్రాలు చూపలేని పక్షంలో లక్షలాదిమంది తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదముందని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు పౌరసత్వాన్ని పరిశీలించే అధికారం లేదని వారు పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం కింద అటువంటి అధికారం ప్రభుత్వానికి చెంది వుంటుందన్నారు. అసలు ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలు రాజ్యాంగబద్ధమేనా అని వారు ప్రశ్నించారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు షాదన్ ఫరాసత్, ప్రశాంత్ సేన్, నిజామ్ పాషా ప్రభృతులు తమ వాదనలు వినిపించారు. ఇసి చేపట్టిన ఈ ప్రక్రియ చట్టబద్ధతపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.

బృహత్తర స్థాయిలో చేపట్టిన ఈ ప్రక్రియకు చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్ కొరవడం పట్ల కూడా వారు ఆందోళన వెలిబుచ్చారు. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో మైనారిటీలను, ఇతర నిర్దిష్ట గ్రూపులను ఈ ప్రక్రియ కింద లక్ష్యంగా చేసుకోవడాన్ని కూడా వారు ఎత్తిచూపారు.

అసలు అంశం ఎప్పుడు విచారిస్తాం ?

ఎస్ఐఆర్‌ను సవాలు చేస్తూ ఉత్తరప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ వంటి రాష్ట్రాల నుండి పలు పిటిషన్లు దాఖలవుతుండడం పట్ల సుప్రీం కోర్టు మంగళవారం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "రాజకీయ వ్యక్తులందరూ వెలుగులోకి రావడానికి ఇక్కడకు వస్తున్నారు.అదే మా ఆందోళన"అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. మరిన్ని పిటిషన్లు దాఖలు చేస్తూ ఈ అంశాన్ని మరింత రాజకీయం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన పిటిషన్లను రాష్ట్రాలవారీగా వేరు చేయాల్సిందిగా సూర్యకాంత్, జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ ఆదేశించింది. అప్పుడు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నుండి దాఖలైన పిటిషన్లను వేరువేరుగా విచారిస్తామని తెలిపింది. కొత్తగా దాఖలైన ఐదు పిటిషన్లపై నోటీసులు జారీ చేసింది. ఇవి ఇలాగే కొనసాగుతూ పోతే ప్రధాన అంశమైన ఎస్ఐఆర్ చట్టబద్ధతపై ఇక ఎప్పుడు విచారిస్తామని ఆందోళన వ్యక్తం చేసింది.

ముందుగా ప్రాధాన్యతా ప్రాతిపదికన బీహార్‌లో ఎస్ఐఆర్ చట్టబద్ధతను నిర్ణయించడం ముఖ్యమని చీఫ్ జస్టిస్ స్పష్టం చేశారు. ఎందుకంటే ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియను ప్రభావితం చేస్తుందన్నారు.

అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియ నుండి అస్సాంను ఎందుకు విడిచిపెట్టారని ప్రశ్నిస్తూ ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు నోటీసు ఇచ్చింది. కాగా ఎన్యూమరేషన్ ఫారాలను అందచేసే గడువును పొడిగించాల్సిందిగా తమిళనాడు కోరింది. ప్రస్తుతం శబరిమల యాత్ర కొనసాగుతున్నందున దీన్ని దృష్టిలో వుంచుకుని చర్యలు తీసుకోవాలని కోరింది.

బెంగాల్‌పై ఇసి, కేంద్రానికి నోటీసులు

బూత్ లెవల్ అధికారుల (బిఎల్ఓ) భద్రత కోసం పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించాలని కోరుతున్న పిటిషన్‌పై కూడా సుప్రీం స్పందించింది. దీనిపై ఇసి, కేంద్రానికి నోటీసులు జారీ చేస్తూ, అరాచకత్వాన్ని ఎంత మాత్రమూ అనుమతించేది లేదని స్పష్టం చేసింది. బిఎల్ఓల భద్రతకు హామీ కల్పించేలా ఇసి సకాలంలో చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని పేర్కొంది.

అదనపు సిబ్బందిని నియమించాలి

తీవ్రమైన ఒత్తిళ్ళతో కొనసాగుతున్న ఎస్ఐఆర్ విధులను నిర్వర్తించేందుకు ప్రస్తుతమున్న బిఎల్ఓలు సుముఖంగా లేని పక్షంలో వారి స్థానంలో వేరేవారిని నియమించాలని, అవసరమైతే అదనపు బిఎల్ఓలను కూడా ఏర్పాటు చేయాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన బెంచ్ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. ఒకవేళ ఏ రాష్ట్ర ప్రభుత్వం నుండైనా సహకారం కొరవడితే వెంటనే ఇసి తమకు తెలియచేయవచ్చని జస్టిస్ బాగ్చి తెలిపారు.

అమ్రారామ్

వి శివదాసన్

ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపేయాలి

- సిపిఎం ఎంపి అమ్రారామ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రస్తుత ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపేయాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, సిపిఎం ఎంపి అమ్రారామ్ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన ప్రత్యేక చర్చలో అమ్రారామ్ ప్రజల పౌరసత్వాన్ని ధ్రువీకరించే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని అన్నారు. ఇది మోడీ ప్రభుత్వ సూచనల మేరకే కమిషన్ చర్య తీసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. 'బీహార్‌లో 65 లక్షల మందిని జాబితా నుండి తొలగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చొరబాటుదారులను తొలగించడమేనని ప్రధాన మంత్రి, హోంమంత్రి అంటున్నారు. బీహార్‌లో ఎంతమంది చొరబాటుదారులను తొలగించారో ప్రభుత్వం స్పష్టం చేయాలి. జాబితాలో ఎవరైనా చొరబాటుదారులు ఉన్నట్లు తేలిందా? జాబితా నుండి తొలగించబడిన వారందరూ జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పేదలు. వారి స్థానంలో లేని ధనవంతులందరూ తమ పేర్లను ఆన్‌లైన్‌లో నవీకరించారు. పని కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పేదలకు ఇది తెలియకపోవడంతో వారు దూరంగా ఉంచబడ్డారు. ఇది బీహార్‌లోనే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా జరుగుతుంది. ఎన్నికల కమిషన్, ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయత దెబ్బతింది. ఎన్నికల కమిషన్ నియామకం కోసం సుప్రీంకోర్టు ఒక వ్యవస్థను తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం దానిని దెబ్బతీసింది. ఇప్పుడు కమిషన్ పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంది. ఈ పరిస్థితి మారాలి' అని అమ్రారామ్ అన్నారు.

వందేమాతరాన్ని మతతత్వానికి ఆయుధంగా మార్చుకున్న సంఘ్ పరివార్ : ఎంపి శివదాసన్

వందేమాతరాన్ని కూడా సంఘ్ పరివార్ మతతత్వానికి ఆయుధంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం ఎంపి శివదాసన్ విమర్శించారు. వందేమాతరం మనకు గొప్ప జాతీయ ఉద్యమ చరిత్రను గుర్తు చేస్తుందన్నారు. 'భారత్‌మాత ఎవరు అనే ప్రశ్న తలెత్తుతుంది.

గుజరాత్, మధ్యప్రదేశ్‌లలో తమ పిల్లలను పోషించడానికి ఇబ్బంది పడుతున్న తల్లులు, మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచే తల్లులు, బుల్డోజర్లు తమ ఇళ్లను కూల్చివేసినందున చలిలో వీధుల్లో పడిన తల్లులే భారత్ మాతలు. 'కర్మాగారాలు, గనులు, పొలాల్లో భారత్ మాత కనిపిస్తుంది. రైతుల పోరాట సమయంలో వారు నాసిక్ నుంచి ముంబయికి, అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి కాలినడకన వచ్చారు. 'వందేమాతరం గీతంలో ప్రస్తావించిన స్వచ్ఛమైన నీరు ఎక్కడ ఉంది? గంగా, యమున చెత్తతో నిండి ఉన్నాయి. 'సుఫల్ ఎక్కడ? ఆపిల్ రైతులు, దానిమ్మ రైతులకు సరైన ధర లేదు. మార్కెట్లో ధర భరించలేనిది. పైగా మార్కెట్లో పళ్ల కెమికల్స్‌తో నిండి ఉన్నాయి. 'మలయాజ శీతలం సస్యశ్యామలం' కూడా విదేశీయులదే. దేశ రాజధాని గ్యాస్ ఛాంబర్‌గా మారింది. ఢిల్లీ వాసులు అత్యంత కలుషితమైన గాలిని పీల్చుకుంటున్నారు' అని ఎంపి పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాలో పేరు చేర్చుపై సోనియాకు ఢిల్లీ కోర్టు నోటీసులు

- ఖండించిన ప్రియాంకా వాద్రా

న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాలో పేరు చేర్చుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. భారత పౌరసత్వం 1983లో రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తుకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..

చెక్ రిపబ్లిక్ ప్రధానిగా ఆండ్రేజ్ బాబిస్ ప్రమాణస్వీకారం

ప్రాగ్ : చెక్ రిపబ్లిక్ నూతన ప్రధానమంత్రిగా ఆండ్రేజ్ బాబిస్ మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులు పీటర్ పావెల్ బాబిస్ చేత ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాబిస్ మాట్లాడుతూ 'స్వదేశంలో లేదా ప్రపంచంలో ఎక్కడైనాసరే చెక్ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడతాను' అని తెలిపారు. అలాగే, చెక్ రిపబ్లిక్‌ను 'భూమిపై జీవించడానికి ఉత్తమమైన ప్రదేశం'గా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని బాబిస్ హామీ ఇచ్చారు.

ప్రపంచంలోనే మొదటి ఫోరెన్సిక్ 'వర్సిటీ'

- 70 రకాల కోర్సులు
- వైస్ ఛాన్సలర్ వ్యాస్ వెల్లడి

అహ్మదాబాద్ నుంచి ఎస్‌వి బ్రహ్మం

అహ్మదాబాద్‌లో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన ఫోరెన్సిక్ సైన్సు యూనివర్సిటీ ప్రపంచంలోనే మొట్టమొదటిదిగా నిలిచింది. నేరపరిశోధనలో ఫోరెన్సిక్ నివేదికే కీలక పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. నేరస్తులను గుర్తించేందుకు ఈ వ్యవస్థ ఇచ్చే నివేదికలు కోర్టులకు ఆధారం. కేసులను ఛేదించడానికి పోలీసుల విచారణకు ఇవి ఉపయోగపడతాయి. ఇలాంటి ఫోరెన్సిక్ విజ్ఞానానికి గుజరాత్ రాజధాని గాంధీనగర్లో వున్న నేషనల్ ఫోరెన్సిక్ యూనివర్సిటీ కేంద్ర బిందువుగా మారింది. ప్రపంచంలోనే ఇది మొదటి నేర పరిశోధన శాస్త్ర కేంద్రంగా రికార్డుల్లోకి చేరింది. ఈ యూనివర్సిటీని మంగళవారం నాడు ప్రెస్ బ్యూరో ఇన్ఫర్మేషన్ నేతృత్వంలో రాష్ట్ర మీడియా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ వ్యాస్ మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ లక్ష్యాలను వివరించారు. ఇక్కడ ప్రస్తుతం 70 కోర్సుల్లో ఫోరెన్సిక్ విద్యను ఏటా 10 వేల మంది విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. అనేక దేశాల నుంచి, మన దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి 7 వేలమంది పోలీస్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. జడ్జిలకూ శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఫింగర్ ప్రింట్స్, డిఎన్ఎ, బాలస్టిక్స్, సైబర్ క్రైమ్స్ వంటి కీలక కోర్సులు నిర్వహిస్తున్నట్లు

వెల్లడించారు. యూనివర్సిటీ 2009లో మోడీ హయాంలో స్థాపించారన్నారు. గడిచిన 16 ఏళ్లలో ఎంతో విజ్ఞానాన్ని విద్యార్థులకు, అధికారులకు అందించామని చెప్పారు. దేశంలో 15 క్యాంపస్‌లు నడుస్తున్నాయన్నారు. ఎపిలోనూ త్వరలోనే క్యాంపస్ పెడతామన్నారు. కేరళ, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, యుపి, బీహార్ రాష్ట్రాల్లోనూ ఫోరెన్సిక్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నేర పరిశోధనలకు అవసరమైన నిపుణులను తయారు చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నో కేసుల్లో తమ నివేదికలు నేరస్తులను గుర్తించేలా చేశాయన్నారు. ఎన్నో రివార్డులు వచ్చాయన్నారు. అన్ని రాష్టాల్లో క్యాంపస్‌లు ఏర్పాటైతే నేర పరిశోధనలు వేగంగా సాగుతాయన్నారు.

కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు

- తొలి దశలో భారీగా పోలింగ్

తిరువనంతపురం : కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం జరిగిన తొలి దశలో భారీగా పోలింగ్ నమోదయింది. మంగళవారం ఏడు జిల్లాల్లో తొలి దశ పోలింగ్‌ను నిర్వహించారు. సాయంత్ర 6 గంటల సమయానికి మూడు జిల్లాల్లో పోలింగ్ 70 శాతానికి పైగా పోలింగ్ నమోదయింది. తిరువనంతపురం, కొల్లాం, పథనంథిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం జిల్లాల్లో తొలి దశ జరిగింది. వీటిలో ఎర్నాకుళం జిల్లాలో అత్యధికంగా 73.36 శాతం, అలప్పుజలో 72.74 శాతం, ఇడుక్కిలో 70.26 శాతం నమోదయింది. కొట్టాయంలో 69.77 శాతం, కొల్లాంలో 69.32 శాతం, తిరువనంతపురంలో 65.93 శాతం, పథనంథిట్టలో 65.91 శాతం పోలింగ్ నమోదయింది. మంగళవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమయింది. 595 స్థానిక సంస్థలకు ఈ తొలి దశలో ఎన్నికలు జరిగాయి. రెండో దశ ఈ నెల 11న జరగనుంది. ఈ నెల 13న ఫలితాలు వెల్లడించనున్నారు. తిరువనంతపురంలో క్యూలైన్‌లో నిల్చున్న ఒక వృద్ధ మహిళా ఓటర్ మృతి చెందారు. పట్టణంలోని తిరువల్లం వార్డులోని పచలూర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన బూత్ నంబర్6లో 73 ఏళ్ల శాంత అనే ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం క్యూలైన్‌లో వేచిచూస్తున్నారు. అయితే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. కాని అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

'బంకిందా' వ్యాఖ్యలపై మోడీ క్షమాణలు చెప్పాలి

- మమతా డిమాండ్

కుచ్ బెహార్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లోక్‌సభలో చేసిన 'బంకిందా' వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం డిమాండ్ చేశారు. కుచ్ బెహార్‌లో జరిగిన ర్యాలీలో మమతా ప్రసంగిస్తూ 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి మోడీ ఇంకా పుట్టలేదని, కానీ.. బెంగాల్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య యోధుల్లో ఒకరి గురించి అల్పంగా మాట్లాడుతున్నారు' అని విమర్శించారు. 'బంకిమ్ చంద్ర చటోపాధ్యాయకు ఇవ్వాల్సిన కనీస గౌరవాన్ని కూడా మోడీ ఇవ్వడంలేదని. దేశానికి మోడీ క్షమాపణలు చెప్పాలన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బెంగాల్ సంస్కృతిని, భాషను, వారసత్వాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. వందేమాతరంపై చర్చ సందర్భంగా సోమవారం లోక్‌సభలో మోడీ మాట్లాడుతూ బంకిమ్ చంద్ర చటోపాధ్యాయను ఉద్దేశించి 'బంకిందా' అని వ్యాఖ్యానించారు.

'కొటియా' గుండెల్లో బాక్సైట్ గునపం

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలు అమలు చేస్తుండేవి. 2019 నుంచి ఒడిశా ప్రభుత్వం ఎపి ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకుంటూ దౌర్జన్యానికి దిగుతోంది. ఒడిశా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు కొటియా గ్రామాల గిరిజనులపై 2019 నుంచి దౌర్జన్యానికి దిగుతున్నారు. ఎపి వైపు ఉండకుండా ఒడిశాలో ఉండాలంటూ ఒత్తిడి పెంచుకుంటూ వస్తున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొటియా గ్రామాల గిరిజనులను ఓటు వేయనీయకుండా ఒడిశాలోని కొరాపుట్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అయినా, నిర్బంధాన్ని అధిగమించి కొటియా గ్రామాల ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఒడిశాకు చెందిన కేంద్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

ఎపి-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో పట్టు చెన్నూరు, పగుల చెన్నూరు, గంజాయిబద్ర, సారిక, కురుకుట్టి పంచాయతీల్లో 21 కొటియా గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మెజారిటీ గ్రామాల ప్రజలు ఎపిలో కొనసాగేందుకు ఇష్టపడుతున్నారు. కొటియాకు సమీపంలోని నాలుగైదు గ్రామాల ప్రజలు మాత్రం ఒడిశాలో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎపిలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఒడిశా ప్రభుత్వం దౌర్జన్యాలకు దిగింది. ఒడిశాకు చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్... 'ఆంధ్రా గోబ్యాక్' అంటూ ఎపి అధికారులనుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. పట్టుచెన్నూరు గ్రామంలో పర్యటనకు వచ్చిన సందర్భంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అప్పట్లో వివాదాస్పదమయ్యాయి.

అప్పట్లో ఎపి డిప్యూటీ సిఎంగా ఉన్న రాజన్నదొర... కొటియా గ్రామాల్లో పర్యటించేందుకు ప్రయత్నించగా ఒడిశా అధికారులు, ప్రజాప్రతినిధులు బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ పర్యటన వల్ల రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతకు దారితీస్తుందని ఎపి పోలీసులు హెచ్చరించడంతో ఆయన పర్యటన విరమించారు.

ఎపి అభివృద్ధి పనులకు అడ్డుకుంటున్న వైనం

కొటియా గ్రామాల్లో ఎపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను తరచూ ధ్వంసం చేయడం, అడ్డుకోవడం వంటి దుశ్చర్యలకు గత ఐదు సంవత్సరాలుగా కొరాపుట్ జిల్లా పొట్టంగి సమితి అధికారులు, పోలీసులు పాల్పడుతున్నారు. ఎగువ శెంబి, దిగువ శెంబి, గంజాయిబద్ర గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని ధ్వంసం చేయడం, జలజీవన్ మిషన్ కింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని అడ్డుకోవడం వంటి చర్యలకు ఒడిశా పాల్పడింది. ఇప్పటికీ పొట్టంగి సమితి అధికారులు, పోలీసులు దౌర్జన్యాలను కొనసాగిస్తున్నారు.

ఎపి సర్కార్ మౌనం

ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తోంది. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపితో టిడిపి అధికార భాగస్వామిగా ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వం ఒడిశా ఆగడాలపై నోరు మెదపడం లేదు. కొటియా గ్రామాల పరిధిలో వచ్చే ఏడాది జనవరి నుంచే బాక్సైట్ తవ్వకాలు ప్రారంభమవుతాయని నాల్కో సిఎండి బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ ఇప్పటికే ప్రకటించారు. ఎపి సర్కార్ మౌనం వీడి కొటియా గ్రామాలను, అక్కడి గిరిజనులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

10 శాతం విమానాలు కుదించాలి

- ఇండిగోకు కేంద్రం ఆదేశాలు
- 400 నుండి 500వరకు విమానాలు తగ్గించుకుంటున్న ఇండిగో

న్యూఢిల్లీ : పూర్తి స్థాయిలో అన్ని విమానాలు నడపడంలో విఫలమైనందున 10 శాతం విమానాల్లో కోత విధించాలని ఇండిగోకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. తమ విమాన సర్వీసులు దాదాపు సాధారణ స్థితికి వచ్చాయని ఇండిగో సంస్థ మంగళవారం పేర్కొన్నప్పటికి కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం తరపున పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డిజిసిఎ) ఇండిగోకు ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం ఇండిగో రోజుకు సుమారు 2200 సర్వీసులు నిర్వహిస్తున్నందు వలన 200కు పైగా సర్వీసులను రద్దు చేయాల్సి ఉంటుంది.

కాగా, మరోవైపు ఇండిగో సిఇఒ పీటర్ అల్బర్స్ ఒక వీడియో ప్రకటనలో ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో స్థిరీకరించబడ్డాయని, సంస్థ వెబ్‌సైట్‌లో కనిపించే విమానాలు సర్దుబాటు చేసిన నెట్‌వర్క్‌తో షెడ్యూల్ ప్రకారం నడుస్తాయని తెలిపారు. డిసెంబరు 8నాటికి, తమ నెట్‌వర్క్‌లోని 138 ప్రాంతాలకు విమానాలు నడిపామని చెప్పారు. అలాగే ఆన్ టైమ్ పెర్‌ఫార్మెన్స్ (అంతరాయాలు, ఆలస్యాలు లేకుండా సకాలంలో విమానాలు రాకపోకలు) కూడా సాధారణీకరించబడిందని అల్బర్స్ తెలిపారు. పైలట్ల విధులు, పనివేళలకు సంబంధించి ప్రభుత్వం సవరించిన నిబంధనల కారణంగా తమకు ప్రణాళికాపరమైన ఇబ్బందులు తలెత్తాయని, వాటివల్లే ఈ అంతరాయాలు కలిగాయని ఇండిగో డిజిసిఎకు, కేంద్ర పౌర

విమానయానశాఖకు ఇప్పటికే తెలియచేసింది.

నవంబరు 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం ఇండిగో ఎయిర్‌లైన్స్ స్వయంగా వెల్లడించిన మేరకు అవసరమైన దానికన్నా 65మంది కెప్టెన్లు తక్కువగా వున్నారు. మొత్తంగా 2422మంది కెప్టెన్లు అవసరం కాగా, 2357మందే అందుబాటులో వున్నారు. దీంతో నెల రోజులు గడిచేసరికి ఎయిర్‌లైన్స్ పెద్ద సంక్షోభంలో పడిపోయింది.

మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కూడా పక్కనబెట్టడం ద్వారా రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని వామపక్షాలు విమర్శించాయి.

మతోన్మాద విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా, అలాగే మతోన్మాద శక్తులు ఏర్పాటు చేసిన నిరసనల్లో చేరేందుకు తిరస్కరించడం ద్వారా రాష్ట్ర బహుళ సంప్రదాయాలను పరిరక్షించడానికి సామరస్యంగా నిలబడినందుకు మదురై, తమిళనాడు ప్రజలను వామపక్షాలు అభినందించాయి. ఈ విషయాన్ని ధృఢంగా ఎదుర్కొనడంలో రాష్ట్రంలోని డిఎంకె ప్రభుత్వం తీసుకున్న వైఖరి ఆదర్శనీయమని వామపక్ష పార్టీలు పేర్కొన్నాయి. ఈ విషయంలో అన్నాడిఎంకె వంటి పార్టీలు మతోన్మాద శక్తులను సమర్థిస్తున్నాయని విమర్శించాలని ఆ ప్రకటన పేర్కొంది.

మదురై ఎంపి సు.వెంకటేశన్‌ను హిందూత్వ గ్రూపులు లక్ష్యంగా చేసుకోవడాన్ని, ఆయనను హత్య చేస్తామంటూ బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వామపక్షాలు పేర్కొన్నాయి. ప్రజల జీవనోపాధులపై, రాజ్యాంగ హక్కులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడుల నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి సంఘ పరివార్ పాల్పడుతున్న ఇటువంటి మతోన్మాద రాజకీయాలను అన్ని ప్రజాస్వామ్య శక్తులు, లౌకిక భావ సారూప్యత కలిగిన ప్రజలు ధృఢంగా వ్యతిరేకించాలని వామపక్షాలు పిలుపిచ్చాయి.

వివక్ష, పేదరిక నిర్మూలనే ధ్యేయం

- విద్య, వ్యవసాయ, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం
- తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్ రెడ్డి
- రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు హామీలు



ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

తెలంగాణలో వివక్ష, పేదరికాన్ని నిర్మూలించడమే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమనీ, విద్య, వ్యవసాయ, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ సుస్థిర, సమ్మిళత అభివృద్ధికి బాటలు వేసేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ దార్శనిక పత్రంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 ముగింపు సభ మంగళవారంజరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్‌బెర్రి, ఆర్‌బిఐ మాజీ గవర్నర్లు దువ్వూరి సుబ్బారావు, రఘురాం రాజన్, ఎస్టీమ్ గ్లోబల్ గెస్ట్ సర్ టోనీబ్లెయర్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ మహీంద్రా ఆనంద్, ఆర్థిక వేత్త అరవింద్ సుబ్రమణ్యం, కార్తిక్ మురళీధరన్, సినీనటుడు చిరంజీవి, ఆన్‌లైన్‌లో ప్రేమ్‌జీ వాసవ్ తదితరులు హాజరయ్యారు. రెండు రోజుల సమ్మిట్‌లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు హామీ ఇచ్చారని అధికార వర్గాలు తెలిపాయి.

ముగింపు సభలో సిఎం రేవంత్ మాట్లాడుతూ..విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ఆన్‌లైన్‌లో నాలుగు లక్షల మంది తమ విలువైన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉందని తెలిపారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో కొమ్రంభీం, ఆ తర్వాత భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది పోరాటాలు చేసిన గడ్డ ఇది అని గర్వంగా చెప్పారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. దేశంలో 2.9 శాతం జనాభాగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఐదు శాతం జిడిపిని అందిస్తుందన్నారు. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తొలుత విద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడున్న ప్రముఖ యూనివర్సిటీలు, ప్రముఖ ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని వివరించారు. అదే దారితో తమ ప్రభుత్వం కూడా విద్య, ఇరిగేషన్‌తో పాటు కమ్యూనికేషన్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని గుర్తించిందన్నారు. చైనా, జపాన్, కొరియా, సింగపూర్ దేశాల్లో అభివృద్ధే తమకు రోల్‌మోడల్ అని చెప్పారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భారతీయుల ఆయు ప్రమాణం 73 ఏండ్లుగా ఉన్నదంటే దానికి నెహ్రూ తీసుకొచ్చిన విధానాలే కారణమని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వంద నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నామనీ, ఒక్కోదాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యపై వెచ్చించే దాన్ని పెట్టుబడిగా కాకుండా రాబడిగా చూస్తున్నామన్నారు. ఉన్నత చదువులు చదివిన వారిలోనూ స్కిల్స్ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతో పాటు వారిలో స్కిల్స్ పెంచే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని హామీనిచ్చారు. 140 కోట్ల ప్రజానీకమున్న మన దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్‌మెడల్ కూడా రాకపోవడం తనను కలిచివేసిందన్నారు. క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరముందని తెలిపారు.

జీవన సౌరభం

చేసే పనిని ప్రేమించగలిగితే ఎలాంటి పనైనా సృజనాత్మకంగా ఉంటుంది.

మీకోసం

ఆముదం, గ్లిజరిన్ కలిపిన మిశ్రమాన్ని ముఖంపై రాసుకుంటే మచ్చలు రాకుండా మొటిమలు పోతాయి.



శశి నిర్ణయం

టీచర్ క్లాసులో అటెండెన్స్ తీసుకోవడం అప్పుడే పూర్తి అయ్యింది. శశి చేతులు కట్టుకుని బెరుకు బెరుగ్గా టీచర్ దగ్గరికి వచ్చి నిలబడ్డాడు. 'దేనికన్న'ట్టు చూశారు టీచర్ వసుంధర. 'టీచర్, మా తాతయ్య స్కూలుకి ఇవ్వమని కొన్ని పుస్తకాలు ఇచ్చారు. అవి మా తాతయ్య రాసిన పిల్లల కథల పుస్తకాలు' అన్నాడు శశి మెల్లిగా. ఆ మాటకి టీచర్ 'ఓహ్ గ్రేట్!' అన్నారు నవ్వుతూ. దాంతో శశిలోని బెరుకుదనం పోయింది. 'తీసుకురమ్మంటారా?' అని అడిగాడు ధైర్యంగా.

'ష్యూర్! ష్యూర్!' అన్నారు టీచర్. తన స్కూలు బ్యాగు నుంచి రెండు పుస్తకాల్ని బయటికి తీశాడు శశి. ఒక్కసారిగా క్లాసు రూంలో కొత్త పుస్తకాల వాసన కమ్ముకుంది. క్రితం రోజే అవి ప్రెస్ నుండి వచ్చాయి. పిల్లలంతా పుస్తకాల్ని అపురూపంగా చూస్తున్నారు. శశికి గర్వంగా అనిపించింది.

'సంతకం పెట్టి ఇవ్వు శశి' అని టీచర్ అనడంతో శశికి సంబ్రమంగా అనిపించింది. రెండు పుస్తకాలని తెరచి, మొదటి పుట మీద వాడి పేరు రాశాడు. అదే వాడి 'సంతకం' మరి...

ఇప్పటివరకూ వాడు పెట్టిన మొదటి సంతకమేమో శశికి థ్రిల్లింగ్‌గా వుంది. సంతకం కింద 'బడి లైబ్రరీకి' అని రాయమన్నారు టీచర్. కారిడార్‌లో నడుస్తున్న ప్రిన్సిపాల్ రెహమాన్ సార్‌కి, టీచర్ దగ్గర నిలబడి వున్న శశి కనబడి, 'విషయం ఏమిటి?' అని అడిగారు. టీచర్ ప్రిన్సిపాల్ సర్‌కి సంగతి చెప్పారు. 'గుడ్! వెరీ నైస్!' అని మెచ్చుకున్నారు.

'పిల్లలూ మీరు కేవలం క్లాసు పుస్తకాలు మాత్రమే చదివితే సరిపోదు. కథల పుస్తకాలూ, నాలెడ్జ్ బుక్సూ చదివితే, మీలో జ్ఞానం పెరుగుతుంది. కొత్త కొత్త ఆలోచనలు, ఊహలూ వస్తాయి తెలిసిందా? అందుకే మనం రకరకాలైన పుస్తకాలు చదవాలి' అన్నారు. పిల్లలంతా ముక్తకంఠంతో 'అలాగే సార్' అన్నారు.

ప్రిన్సిపాల్ శశికి షేక్‌హాండ్ ఇచ్చారు. పిల్లలంతా చప్పట్లు కొట్టారు. శశికి ఎక్కడలేని ఆనందం కలిగింది. చిన్నప్పుడు తనని తాతగారు భుజాల మీద ఎక్కించుకుని తోటలో తిప్పిన సంగతి ఎందుకో గుర్తుకొచ్చింది వాడికి.

ఇంటికెళ్లగానే బడిలో జరిగినదంత తాతగారితో ఉత్సాహంగా చెప్పాడు. తాత గారు కూడా సంతోషించారు. అమ్మ పెట్టిన వేరుసెనగ ఉండలు తిని, పాలు తాగి తను చదువుకునే గదిలోకి వచ్చాడు. కొన్ని రోజుల క్రితం తను చదువుకోవడానికి నాన్న కొన్న హితోపదేశం కథలు, బుడుగు, జంగిల్ బుక్, రస్కిన్ బాండ్ కథల పుస్తకాలు గుర్తుకొచ్చాయి వాడికి. అవి ఇక్కడా అక్కడా పడి వున్నాయి. వాటిని వెతికి, ఖాళీ ర్యాక్‌లో నీట్‌గా సర్దాడు. ఆ రోజు నుండి ఒక్కోదాన్నీ తీసి చదవాలని శశి నిర్ణయించుకున్నాడు.

– ఎస్.హనుమంతరావు,
88978 15656.

నేను గీసిన బొమ్మ

ఎన్.ఐశ్వర్య,
9వ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్
విరుపాపురం,
హాలహర్వి మండలం,
కర్నూలు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'మత్తు'కు విముక్తి కేంద్రాలు...

మానవ శరీరానికి మిక్కిలి హాని కల్గించేవి మాదక ద్రవ్యాలే. వీటిని వినియోగించటం ప్రమాదకరమైన వ్యసనం. నేటి సమాజంలో యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైంది. మాదక ద్రవ్యాల్లో హెరాయిన్, గంజాయి, కొకైన్ బాగా వినియోగంలో ఉన్నాయి. కొందరు డబ్బు సంపాదనే ధ్యేయంగా అక్రమ వ్యాపారాల్లో దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయల్ని గడిస్తుంటే, యువత వాటిని వినియోగిస్తూ చెడిపోయి సమాజానికి ద్రోహం చేస్తుంది. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. అది వ్యసనంగా మారిన తర్వాత దానిని పొందటానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడటం లేదు. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులవుతారు. ఇలాంటి వ్యసనపరుల్ని మళ్లీ మామూలు మనుషుల్ని చేయడం చాలా కష్టమైన పని. వీరిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కొంతమేరకైనా మత్తు వ్యసనం నుంచి బయటపడే వీలుంది.

'నీతోడు'తో కొత్త జీవితం

వ్యసనం అనేది ఒక వ్యాధి. దాని నుంచి కోలుకోవటం సాధ్యమే. సరైన సంకల్పం, మద్దతుతో దీనిని జయించొచ్చు. మత్తుపదార్థాల వ్యసనం నుండి బయటపడటం ఒక సవాలుగా ఉండొచ్చు. సులభమైన, సహజమైన, ప్రభావవంతమైన మార్గాలు కొంతమేర నమ్మకమైన వైద్య, మానసిక చర్యలు కొన్ని ముఖ్యమైన మార్గాలుగా చెప్పొచ్చు. మాదక ద్రవ్యాల సేవనం అత్యంత ప్రమాదకరం. అంతటితోనే ఇక మార్పురాదనే భావన సరికాదు. పిల్లలైనా..పెద్దలైనా ఈ వ్యసనం బారిన పడి అతలాకులమవుతుంటే వారిని కొన్ని పద్ధతుల ద్వారా వారి జీవనశైలిలో మార్పులు చేయటం ద్వారా మళ్లీ మామూలు జీవితాన్ని గడిచేలా చేయొచ్చు. దీనికి కుటుంబం, స్నేహితులు, సహాయక బృందాలు, పునరావాస కేంద్రాల మద్దతు, సరైన చికిత్స, వ్యసనం వెనుక ఉన్న కారణాలను అర్థం చేసుకోవడం ద్వారా ఈ దుర్మార్గపు చక్రాన్ని విచ్ఛిన్నం చేసి సాధారణ జీవితానికి తిరిగి రావడం ఖచ్చితంగా సాధ్యమే. పరిస్థితుల ప్రభావమో...తల్లిదండ్రుల అలవాట్లు, ప్రవర్తన వల్లనో కొందరు బాలలు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారు. ఇలా మత్తుకు బానిసైన యువతకు 'నీతోడు మానసిక పరివర్తన కేంద్రం' అండగా నిలుస్తోంది. బతుకుపై ఆశ పెంచుతోంది. మత్తు వీడేలా చేసి వారిలో మార్పు తీసుకొస్తుంది. విజయవాడ గాంధీనగర్‌లోని పెజ్జోనిపేట వద్ద నవజీవన్ బాలభవన్ సొసైటీ 'నీతోడు మానసిక వికాస కేంద్రం'ను నిర్వహిస్తోంది. 2021 సెప్టెంబర్‌లో ప్రారంభమైన ఈ కేంద్రం ఎందరికో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తోంది. వ్యసనాలకు లోనైన వారిని గుర్తించి వారికి నిపుణులైన మానసిక వైద్యులు, సైకాలజిస్ట్‌ల చేత కౌన్సెలింగ్ ఇప్పిస్తోంది. ఇలా ప్రారంభం నుంచి ఇప్పటివరకూ వేలాదిమందికి కౌన్సెలింగ్ ఇచ్చి మామూలు స్థితికి తీసుకొచ్చేలా చేసింది.

మత్తు బానిసలకు పునరావాసం

ఏలూరు జిల్లా నూజివీడు మండలం పొలసానిపల్లి గ్రామం (గొల్లపల్లి అడ్డరోడ్డు)లోని నవజీవన్ బాలభవన్ సొసైటీ (బోస్కో డి–ఎడిక్షన్ సెంటర్) మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రం ఎందరో బాధితులకు పునరావాసం కల్పిస్తోంది. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉన్న ఈ కేంద్రం ద్వారా ఇప్పటికే వందలాదిని మత్తు కోరల నుంచి విముక్తి పొందేలా చేసింది. సువిశాల విస్తీర్ణంలో చల్లని, ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలో ఏర్పాటుచేశారు. బాలలు, యువతను మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తి కల్పించి వారికి ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తోంది. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోని వారైనా మత్తు భారిన పడిన ఎవ్వరికైనా ఇక్కడికి తీసుకొస్తే కొంత విముక్తి లభిస్తుంది. వ్యసనాల నుంచి బయటపడేలా అనేక రకాల పద్ధతులను అవలంబిస్తున్నారు.

ఏయే సేవలు అందిస్తారంటే..

ఆయా కేంద్రాల్లో డాక్టర్లు, నర్సులు, కౌన్సిలర్లు, మానసిక వైద్యులు, యోగా నిపుణులు, కుటుంబ సలహాదారులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనో ఉల్లాసాన్ని పంచేలా ఉపాధ్యాయులు తదితరులు ఉంటారు. ఈ సంస్థ ద్వారా నిరంతరం డాక్టర్ల పర్యవేక్షణ ఉంటుంది. మాత్రలు, ఇంజక్షన్ల ద్వారా వైద్యం, కౌన్సిలింగ్, థెరపీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, చెడు వ్యసనాల దుష్పరిణామాలను తెలియజేసి వారు దానినుంచి బటయపడే మార్గాలను తెలియ జేస్తున్నారు. వ్యక్తిత్వ వికాసం, మనో వికాసం, కెరీర్ గైడెన్స్ వంటి ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నారు. చదువు ఆవశ్యకత, కుటుంబ గౌరవం, మానవీయ విలువలు వంటి అంశాలపై సుదీర్ఘంగా తెలియ జేస్తున్నారు. పలు రకాల యోగా, ధ్యానం శారీరక, మానసిక ఉల్లాసం పొందే కార్యక్రమాలతో పాటుగా ఒత్తిడిని జయించి మత్తుకు దూరంగా చక్కగా విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన టెక్నిక్‌లను బోధిస్తున్నారు. ఆటలు, పాటలు, టివి, తోటపని, వీడియోల ప్రదర్శనలు వంటివి ఉంటాయి.

– యడవల్లి శ్రీనివాసరావు

ఆదుకుంటున్నాం...

మాదకద్రవ్యాలకు బానిసలైన, హెచ్ఐవి, ఎయిడ్స్ సోకిన వారు, వైకల్యాలున్నవారు, దయనీయ పరిస్థితుల్లో నివసిస్తున్న వలసదారులు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లల రక్షణ, పునరావాసం కోసం పనిచేస్తున్నాం. వీధి బాలలు, యువత, బాల కార్మికులకు పునరావాసం కల్పిస్తున్నాం. డాన్ బాస్కో నెట్‌వర్క్ పేరుతో 36 సంవత్సరాల క్రితం 1989లో విజయవాడలో నవజీవన్ బాలభవన్ సొసైటీ పనిచేస్తోంది. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించాం.

-పి.తంబిజోసెఫ్,
నవజీవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

మార్పుతీసుకొచ్చేందుకు కృషి

మా కేంద్రాలకు వచ్చే వారిలో ఏడేళ్ల వయస్సు నుంచి పెద్ద వయస్సు వారు ఉంటున్నారు. కొందరు పిల్లల్లో విపరీత ధోరణులు కన్పిస్తున్నాయి. తల్లిదండ్రులు తమ చేయి దాటిపోయిన తర్వాత తీసుకొస్తున్నారు. అలాంటి వారిని కూడా కౌన్సెలింగ్ ద్వారా సాధారణ వ్యక్తుల్లా తీర్చిదిద్దుతున్నాం. సెంటర్‌కు వచ్చే పిల్లల్లో ఎక్కువగా సొల్యూషన్ తీసుకుంటున్న వారు ఉన్నారు. తల్లిదండ్రులు తమ అలవాట్లు మానుకోవాలి. ఒక వయస్సు వచ్చిన పిల్లల్లో ప్రవర్తనలో తేడాలు గమనించాలి. ముందస్తుగా గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పిస్తే త్వరగా మార్పువచ్చే అవకాశం ఉంటుంది.

– జి.శేఖర్‌బాబు, మేనేజర్,
నవజీవన్ బాలభవన్, విజయవాడ.

'అఖండ 2 : తాండవం'కు లైన్‌క్లియర్

11న ప్రీమియర్స్ : 12న థియేటర్లలో విడుదల

మద్రాస్ హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటంతో ఈనెల 12న 'అఖండ 2 : తాండవం' సినిమా విడుదల కానుంది. ఈమేరకు హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రంనాడు 14 రీల్స్ ప్లస్ సంస్థ తరపున నిర్మాతలు రామ్ ఆచంట, గోపి ఆచంట మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈరోస్ సంస్థకు 14 రీల్స్ ప్లస్ సంస్థల మధ్య జరిగిన చర్చలు ఫలప్రదం కావటంతో వివాదం కొలిక్కి వచ్చింది. 11న రాత్రి 9 గంటల నుంచి ప్రీమియర్స్, 12న థియేటర్లలో సినిమా విడుదల చేస్తామని ప్రకటించారు. పలు బాషల్లో బాలకృష్ణ–సంయుక్త మీనన్ జోడీగా తెరకెక్కిన సినిమా 'అఖండ 2 : తాండవం' ఈనెల ఐదోతేదీన విడుదల కావాల్సివుండగా ఆర్థిక లావాదేవీల వ్యవహారంతో వాయిదాపడిన విషయం తెలిసిందే. తాజాగా క్లియరెన్స్ రావటంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్లతో నిర్మాతలు చర్చలు జరుపుతున్నారు. మిగతా భాషల్లోనూ ఈ సినిమా విడుదల కానుంది.

టిక్కెట్ల రేట్లు పాతవేనా?

గతంలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా టిక్కెట్ల రేట్లను ప్రభుత్వాలు పెంచేశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ స్క్రీన్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 ఒక్కో టిక్కెట్‌పై మూడురోజులపాటు పెంచుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది. అప్పట్లో ప్రీమియర్స్‌కు కూడా అనుమతినిచ్చింది. ఈ ఒక్క షోకు ఏకంగా రూ.600 వసూలు చేసుకునే అవకాశం కల్పించింది. ఎపిలో ఇప్పటికే అఖండ–2 మూవీ టిక్కెట్ ధరలు పెంపునకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.75, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకోవచ్చని ఉత్తర్వులను గతంలో జారీ చేసింది. ప్రీమియర్ షోలకు అనుమతి ఇవ్వడంతో పాటు.. ఏకంగా రూ.600లుగా టిక్కెట్ ధరలను నిర్ణయించింది. సినిమా ఆగిపోవటం, మళ్లీ తేదీ మారటంతో టిక్కెట్ల రేట్లు అలాగే ఉంటాయా? లేదా? మారతాయా? అనేది ఆయా రాష్ట్రప్రభుత్వాల నిర్ణయంపైనే ఆధారపడివుంటుంది.

ఓవర్సీస్‌లో విడుదల ఆలస్యం!

ఓవర్సీస్‌లో 'అఖండ 2 సినిమా విడుదల ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే హాలీవుడ్‌లో రెండు పెద్ద సినిమాల విడుదలతో థియేటర్లు బుక్కయ్యాయి. బాలకృష్ణ సినిమాకు వెంటనే ఓవర్సీస్‌లో థియేటర్లు కేటాయింపుకు సమయం పడుతుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో థియేటర్లు కేటాయింపు ఉన్న చోట్ల విడుదలచేసి మిగిలిన చోట్ల మరోతేదీన విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో ఆన్‌లైన్‌బుకింగ్‌లకు సైట్ ఓపెన్ అయినట్లుగా సమాచారం.

'నరసింహ' సీక్వెల్ 'నీలాంబరి'



కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా, సౌందర్య, రమ్యకృష్ణ నటించిన 'నరసింహ' సినిమాకి సీక్వెల్ రానుంది. ఈ విషయాన్ని రజనీకాంత్ స్వయంగా ప్రకటించారు. టైటిల్ కూడా వెల్లడించడంతో అభిమానులు సంబరపడుతున్నారు. డిసెంబర్ 12న రజనీకాంత్ 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా 'నరసింహ' చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నారు. ఈ రీరిలీజ్ ప్రచారంలో భాగంగా రజనీ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులోనే సీక్వెల్‌ను ప్రకటించారు. 'ఆడవాళ్లందరూ గేట్లు బద్దలు కొట్టి థియేటర్లలోకి వచ్చిన సినిమా 'నరసింహ'. అలాంటి ఈ చిత్రానికి సీక్వెల్ తీయనున్నాం. ఎన్నో సినిమాలు రెండు భాగాలుగా వస్తున్నాయి. అలాంటప్పుడు ఇంత సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ ఎందుకు తీయకూడదు అనిపించింది. రోబో 2.0 (రోబో సీక్వెల్), జైలర్ 2 చేసేటప్పుడు ఈ ఆలోచన వచ్చింది. నరసింహ రెండో భాగాన్ని 'నీలాంబరి' అనే టైటిల్‌తో మీకు అందిస్తాం. ప్రస్తుతం దీని స్టోరీపై చర్చలు నడుస్తున్నాయి' అని రజనీకాంత్ చెప్పారు. 'ఈ నరసింహ కథను నేను రాశాను. స్నేహితుల పేర్లతో నిర్మించాను. ఇందులో ఎంతో పవర్‌ఫుల్ పాత్ర నీలాంబరి కోసం ఐశ్వర్యారాయ్‌ను సంప్రదించాం. కానీ, ఆమె ఆసక్తి లేదని తెలిపారు. ఆ తర్వాత శ్రీదేవి, మాధురీదీక్షిత్ పేర్లను కూడా పరిశీలించాం. అలా చాలామంది పేర్లు చర్చించుకున్న తర్వాత దర్శకుడు రమ్యకృష్ణ అయితే న్యాయం చేయగలరని చెప్పారు. దీంతో రమ్యను ఎంపిక చేశాం' అని రజనీ తెలిపారు.

'వి.శాంతారాం' చిత్రంలో జయశ్రీగా ...

భారతదేశం గర్వించే చిత్రాలను తెరకెక్కించిన దర్శక, నిర్మాత, నటుడు వి.శాంతారాం జీవిత గాథను అభిజీత్ శిరీష్ దేశ్ పాండే తెరకెక్కిస్తున్నారు. ఇందులో శాంతారామ్ పాత్రను బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది పోషిస్తున్నారు. శాంతారామ్ రెండవ భార్య, జయశ్రీ పాత్రలో తమన్నా భాటియా కనిపించబోతున్నారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాతలు రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే, సరిత అశ్విన్ వర్దే తెలిపారు. ఈ సందర్భంగా తమన్నా పోస్టర్‌ను విడుదల చేశారు. జయశ్రీ అప్పట్లో 'డాక్టర్ కుట్నీస్‌కి అమర్ కహానీ, శాకుంతల, చంద్ర రావ్ మోర్, దహేజ్' తదితర చిత్రాలలో నటించి, నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. అలనాటి నటి పాత్రను తాను చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, తనకు ఈ పాత్ర ఇచ్చిన 'వి శాంతారాం' మేకర్స్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని తమన్నా ఈ సందర్భంగా చెప్పారు.

వరుణ్ 'నయనం' ట్రైలర్ విడుదల

వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'నయనం'. స్వాతి ప్రకాష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ప్రియాంక జైన్, ఉత్తేజ్, అలీ రెజా, రేఖా నిరోషా, హరీష్ లాంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషించారు. సస్పెన్స్, డ్రామా అంశాలు ప్రధానంగా ఉన్న ఈ సిరీస్ ఈ నెల 19 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో, మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, తాజాగా ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సిరీస్ మొత్తం ఓ డాక్టర్ చుట్టూ తిరిగే రహస్యాలు, థ్రిల్లింగ్ అంశాలతో నిండి ఉంటుందని ఈ ట్రైలర్‌లో చూపించారు.

ఆదుకున్న హార్దిక్

- మిస్టరీ స్పిన్నర్ వరుణ్ మాయ
- దక్షిణాఫ్రికా 74 పరుగులకే ఆలౌట్
- తొలి టి 20లో టీమిండియా ఘన విజయం

కటక్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో టీమిండియా ఘన విజయం సాధించింది. భారతజట్టు నిర్దేశించిన 176పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా జట్టు 74పరుగులకే కుప్పకూలింది. దీంతో టీమిండియా 101 పరుగుల తేడాతో గెలిచి ఐదు టి20ల సిరీస్‌లో శుభారంభం చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 175పరుగులు చేసింది. తొలుత హార్దిక్ పాండ్యా(59నాటౌట్) అర్ధసెంచరీకి తోడు, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం భారత బౌలర్లు అర్ష్‌దీప్, బుమ్రా, వరణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లకు తోడు హార్దిక్, దూబే ఒక్కో వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికాను కట్టడి చేశారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో బ్రెవీస్(22), స్టబ్స్(14), మార్‌క్రమ్(14), యాన్సెన్(12) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. అంతకుముందు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అర్ధసెంచరీకి తోడు హైదరాబాద్ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ, అక్షర్ పటేల్ రాణించడంతో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో టీమిండియా భారీస్కోర్ నమోదు చేసింది. తొలుత శుభ్‌మన్ గిల్(4)ను ఎన్గిడి ఔట్ చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(12) యాన్సెన్ ఔట్ చేయడంతో భారతజట్టు 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(17), తిలక్ వర్మ(26) ఇన్నింగ్స్‌ను చక్క దిద్దారు. సిపమ్లా ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన అభిషేక్.. హ్యాట్రిక్ షాట్ మిస్సై ఔటయ్యాడు. ఆ తర్వాత యాన్సెన్ బౌండరీ వద్ద సూపర్ క్యాచ్ పట్టగా తిలక్ సైతం వెనుదిరిగాడు. చివర్లో హార్దిక్ పాండ్యా ఫోర్లు, సిక్సర్లతో ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి ఆడాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు ఎన్గిడికి మూడు, సిపమ్లాకు రెండు, ఫెర్రెరాకు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హార్దిక్ పాండ్యాకు లభించగా.. రెండో టి20 ఛండీగర్ వేదికగా గురువారం(11న) జరగనుంది.

పాండ్యా విధ్వంసం

టీమిండియా 78 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా(59 నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసాడు. కేవలం 25బంతుల్లో 4సిక్సర్లు, 5ఫోర్ల సాయంతో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. కేశవ్ మహరాజ్ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాదిన హార్దిక్.. సిపమ్లా ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్‌తో స్కోర్‌బోర్డును 100పరుగులు దాటించాడు. చివర్లో జోరు పెంచిన పాండ్యా.. నోర్జె వేసిన 20వ ఓవర్లో సిక్సర్ కొట్టి అర్ధసెంచరీని పూర్తి చేశాడు. ఆ తర్వాత మరో ఫోర్ బాదడంతో టీమిండియా 6 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో నాలుగు సిక్సర్లు బాదిన పాండ్యా టీ20ల్లో వంద సిక్సర్ల క్లబ్‌లో చేరాడు.

స్కోర్‌బోర్డు...

ఇండియా ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)యాన్సెన్ (బి)సిపమ్లా 17, శుభ్‌మన్ (సి)యాన్సెన్ (బి)ఎన్గిడి 4, సూర్యకుమార్ (సి)మార్‌క్రమ్ (బి)ఎన్గిడి 12, తిలక్ వర్మ (సి)యాన్సెన్ (బి)ఎన్గిడి 26, అక్షర్ (సి)ఫెర్రెరా (బి)సిపమ్లా 23, హార్దిక్ పాండ్యా (నాటౌట్) 59, దూబే (సి)ఫెర్రెరా 11, జితేశ్ వర్మ (నాటౌట్) 10, అదనం 13. (20ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 175పరుగులు. **వికెట్ల పతనం:** 1/5, 2/17, 3/48, 4/78, 5/104, 6/137 **బౌలింగ్:** ఎన్గిడి 4–0–31–3, యాన్సెన్ 4–0–23–0, సిపమ్లా 4–0–38–2, నోర్జె 4–0–41–0, మహరాజ్ 2–0–25–0, ఫెర్రెరా 2–0–13–1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (సి)అభిషేక్ (బి)అర్ష్‌దీప్ 0, మార్‌క్రమ్ (బి)అక్షర్ 14, స్టబ్స్ (సి)జితేశ్ శర్మ (బి)అర్ష్‌దీప్ 14, బ్రెవీస్ (సి)సూర్యకుమార్ (బి)బుమ్రా 22, డేవిడ్ మిల్లర్ (సి)జితేశ్ శర్మ (బి)హార్దిక్ 1, ఫెర్రెరా (సి)జితేశ్ శర్మ (బి)వరుణ్ చక్రవర్తి 5, యాన్సెన్ (బి)వరుణ్ చక్రవర్తి 12, మహరాజ్ (సి)జితేశ్ శర్మ (బి)బుమ్రా 0, నోర్జె (బి)అక్షర్ 1, సిపమ్లా (సి)అభిషేక్ శర్మ (బి)దూబే 2, ఎన్గిడి (నాటౌట్) 2, అదనం 1. (12.3ఓవర్లలో ఆలౌట్) 74పరుగులు. వికెట్ల పతనం: 1/0, 2/16, 3/40, 4/45 5/50, 6/68, 7/68, 8/70, 9/70, 10/74 బౌలింగ్: అర్ష్‌దీప్ 2–0–14–2, బుమ్రా 3–0–17–2, వరుణ్ చక్రవర్తి 3–1–19–2, అక్షర్ పటేల్ 2–0–7–2, హార్దిక్ పాండ్యా 2–0–16–1, దూబే 0.3–0–1–1.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజల పక్షం
దినపత్రికలో ఉద్యోగ అవకాశాలు
జర్నలిజం కాలేజీలో శిక్షణ
▶ సబ్ ఎడిటర్లు
▶ రిపోర్టర్లు
▶ వెబ్ జర్నలిస్టులు
తెలుగులో వ్రాయగలిగి ఉండాలి
వర్తమాన, సామాజిక, ఆర్థిక రాజకీయాలపై అవగాహన
జర్నలిజంపై ఆసక్తి కలిగి ఉంటే..
బయోడేటాను మెయిల్ చేయగలరు
కనీస విద్యార్హత : డిగ్రీ చదివినవారు
సంప్రదించాల్సిన అడ్రస్ : ప్రజాశక్తి భవనం,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి, గుంటూరు జిల్లా
prajasakti.hr@gmail.com
ఫోన్ : 94940 98968, www.prajasakti.com
చివరి తేదీ 2025 డిసెంబర్ 10

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68